https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే చాటింపు

సారథ్యంలో

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 46 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ మంగళవారం,నవంబర్,17, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-



విశిష్ట కళా సామ్రాట్‌గా దేవరకొండ కాళిదాస్‌కు పురస్కారం

హీరో సుమన్‌కు కత్తి కాంతారావు స్మారక అవార్డు బహూకరణ





హైదరాబాద్ (డీకే చాటింపు):
మెట్రో ఈవినింగ్స్ దినపత్రిక చీఫ్ ఎడిటర్ దేవరకొండ కాళిదాస్‌ను విశిష్ట కళా సామ్రాట్ పురస్కారం వరించింది.నాలుగు దశాబ్దాలకు పైగా జర్నలిజంలో విశేష సేవలందిస్తున్నందుకు గుర్తింపుగా కాళిదాస్‌కు ఈ అవార్డును బహుకరించారు.భారత్ కల్చరల్ అకాడమీ 29వ వార్షికోత్సవం,తెలుగు ఫిల్మ్ టెలివిజన్ వెల్ఫేర్ ఫోరం 5వ వార్షికోత్సవం పురస్క రించుకొని సోమవారం బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ప్రముఖ హాస్య నటులు బాబు మోహన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి,సినీ హీరో సుమన్, మాజీ ఐఏఎస్ అధికారి పార్థసారధి,హాస్య నటుడు బాబుమోహన్ భారత్ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగబాల సురేష్ చేతుల మీదుగా కాళిదాస్ విశిష్ట పురస్కారం స్వీకరించారు.రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం, నిర్వాహకులు హాజరయ్యారు. పాత తరం ప్రముఖ హీరో కత్తి కాంతారావు స్మారక పురస్కారం-2026ను సినీ హీరో, యాక్షన్ స్టార్ సుమన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశిష్ట కళా సామ్రాట్,విశిష్ట సేవా సామ్రాట్ పురస్కారాలను ప్రముఖులకు బహుకరించారు. విశిష్ట కళా సామ్రాట్ పురస్కారం వకుళాభరణం, వి.వి.కె.విజయ్‌కుమార్, న్యూస్ రీడర్ విజయదుర్గా, ప్రొడ్యూసర్ షరీఫ్ మొహమ్మద్, న్యూస్ యాంకర్ స్వప్న, సినీ నటి జ్యోతిరెడ్డి, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్, డి.వెంకటరమణ, ఆర్జే అయషీ సింగ్, నటి గాయత్రీ భార్గవిలకు అందించారు.అలాగే విశిష్ట సేవా సామ్రాట్ పురస్కారాలను ఆకాంక్ష వేణుమాధవ్, ఎన్.సత్యనారాయణ, నిర్మాత రాందాస్ నాయుడు, సాహితీరంగంలో శశిబాల, గిడుగు కాంతి కృష్ణ, దర్శకులు చిత్తరంజన్ దాస్, పి.ధనలక్ష్మి, డాన్సర్ రాజేష్, నాట్యగురు పి.ఝాన్సీ లక్ష్మీలకు అందజేశారు.



నవ్వులపాలు కావొద్దు, దేశాన్ని అవమానించొద్దు..

- రాహుల్ గాంధీ హైదరాబాద్ సమ్మిట్‌పై కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు ఫైర్..
ప్రజల విశ్వాసం పొందడానికి 7 సూచనలు..



హైదరాబాద్,నవంబర్,16 : హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన “భారత్ సమ్మిట్” రాజకీయంగా తీవ్ర వివాదాస్పదంగా మారింది. రాహుల్ గాంధీ సమక్షంలో విదేశీ నేతలు భారత అంతర్గత రాజకీయాల గురించి వ్యాఖ్యానించడం పై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఇటలీకి చెందిన ఒక నాయకుడు రాహుల్ గాంధీ నినాదమైన “ఓట్ చోర్, గద్దీ ఛోడ్”ను పునరావృతం చేశాడు. ఈ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలో వేదికపై ఉన్న రాహుల్ గాంధీ చప్పట్లు కొడుతూ, నవ్వడంపై బీజేపీ ఫైర్ అవుతోంది. ఈ వివాదంపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. రాహుల్ గాంధీ టార్గెట్‌గా తీవ్ర విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ తనను తాను నవ్వులపాలు చేసుకోవడంతో పాటు దేశాన్ని కూడా అవమానించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని తిరిగి సంపాదించుకోవాలంటే రాహుల్ 7 విషయాలపై దృష్టిపెట్టాలని సూచించారు. రాహుల్ గాంధీ భారత్‌లో ఎక్కువ సమయం గడపాలని, తరచూ రవ్యా విదేశీ వర్యటనలకు వెళ్లడం మానుకోవాలని, సీనియర్ నాయకుల్ని గౌరవించాలని, అ అనుభవజ్ఞులైన నేతల నుంచి నేర్చుకోవాలని సూచించారు. ఇదే విధంగా భారత వ్యతిరేక శక్తుల్ని కలవడం, వారి అజెండాలను ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు. బీజేపీని శత్రువుగా కాకుండా రాజకీయ ప్రత్యర్థిగా చూడాలని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్, ప్రధాని మోడీ వట్ల ద్వేషాన్ని విడిచిపెట్టాలని సూచించారు. పార్లమెంటు కార్యకలాపాలను రాహుల్ గాంధీ మరింత తీవ్రంగా పరిగణించాలని కిరణ్ రిజిజు కోరారు. చర్చలు, సంభాషణల్లో ఎంపీలు చురుకుగా పాల్గొనేలా చూడాలని సూచించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ సంస్థలను గౌరవించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని, పార్టీ ప్రజాస్వామ్య పద్ధతుల్లో పనిచేయాలని రిజిజు అన్నారు. వంశపారంపర్య రాజకీయాలకు ముగింపు పలకాలని సూచించారు.

రామోజీరావు 90వ జయంతి సందర్భంగా

ఘనంగా నివాళులర్పించిన అమిత్ షా

అమరావతి,నవంబర్,16 : మీడియా రంగంలో నైతిక విలువలతో కూడిన జర్నలిజానికి రామోజీరావు తిరుగులేని ప్రతీకగా నిలిచారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొనియాడారు. ఆయన కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని, తన జీవితకాలంలోనే సమాజానికి మార్గదర్శనం చేసే ఒక మహోన్నత వ్యవస్థగా ఎదిగారని ప్రశంసించారు. రామోజీ గ్రూప్ వ్యవస్థాపకులు రామోజీరావు 90వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విశిష్ట కార్యక్రమంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రతిభావంతులకు ‘రామోజీరావు ఎక్సలెన్స్ అవార్డుల’ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రామోజీ గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ కిరణ్ తదితరులు హాజరయ్యారు. సభనుద్దేశించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ.. తొలుత తాను గొప్పదైన తెలుగు భాషలో మాట్లాడలేకపోతున్నందుకు సభికులకు క్షమాపణలు తెలిపారు. అనంతరం రామోజీరావుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ప్రమాణస్వీకారం చేసిన సమయంలో తీవ్ర రద్దీ వల్ల తన వాహనం ముందుకుపోలేక పోయిందని.. ఆ సమయంలో చంద్రబాబు, రామోజీరావు కలసి తనను వారి కారులో ఎక్కించుకుని గుజరాత్ భవన్‌కు చేర్చారని, ఆ విధంగా రామోజీరావుతో తొలి పరిచయం ఏర్పడిందని వివరించారు. ఆ తర్వాత బీజేపీ అధ్యక్షుడిగా, కేంద్ర హోంమంత్రిగా నాలుగు సార్లు రామోజీ ఫిల్మ్ సిటీలో ఆయన్ను కలిసే అవకాశం లభించిందని తెలిపారు.



విజయ డైరీ ఛైర్మన్, నలుగురు డైరెక్టర్ల

ఎన్నికను రద్దు చేసిన ఏపీ హైకోర్టు

డైరీ పాలకవర్గంలో ఏర్పడిన ఖాళీలపై మొదలైన చర్చ- పరిస్థితిని సమీక్షించేందుకు త్వరలో అత్యవసర బోర్డు సమావేశం



అమరావతి,నవంబర్,16:
ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విజయ డైరీ ఎన్నికలకు సంబంధించి కీలకమైన తీర్పును వెలువరించింది. విజయ డైరీ ఛైర్మన్ డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావుతో పాటు మరో నలుగురు డైరెక్టర్ల ఎన్నిక చెల్లదంటూ న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు వారి ఎన్నికను రద్దు చేస్తూ నేడు (నవంబరు 16) తుది ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో పాలకవర్గంలోని ఐదుగురు కీలక సభ్యుల పదవులు రద్దయ్యాయి. వీరిలో గన్నవరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఛైర్మన్ దాసరి వెంకట బాలవర్ధనరావుతో పాటు, ఘంటసాల డైరెక్టర్ సాయి, గన్నవరం డైరెక్టర్ పాలడుగు నాని, నందిగామ డైరెక్టర్ నాగేశ్వరరావు, మైలవరం డైరెక్టర్ శైలజ ఉన్నారు. విజయ డైరీ ఎన్నికల ప్రక్రియపై గతంలో హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల్లో వీరిపై పోటీ చేసిన ప్రత్యర్థి అభ్యర్థులను నిబంధనలకు విరుద్ధంగా డిఫాల్టర్లుగా ప్రకటించారన్నది ప్రధాన వివాదంగా మారింది. పోటీదా రుల అర్హతలు, ఎన్నికల నిర్వహణలో పాటించిన నిబంధనల చట్టబద్ధతను సవాలు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సమగ్ర విచారణ జరిపిన హైకోర్టు, ఐదుగురు సభ్యుల ఎన్నిక చెల్లదని తేల్చిచెప్పింది. ఈ తీర్పు విజయ డైరీ పాలనా వ్యవహా రాల్లో పెద్ద సంచలనంగా మారింది. తదుపరి కార్యాచరణను నిర్ణయించేందుకు పాలకవర్గం త్వరలోనే అత్యవసర బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేసే అవ కాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామం దాసరి బాలవర్ధనరావు నాయకత్వానికి తీవ్ర ఎదురుదెబ్బగా మారింది. విజయ డైరీకి తదుపరి ఛైర్మన్‌గా ఎవరు బాధ్య తలు స్వీకరిస్తారు, రద్దయిన స్థానాలకు మళ్లీ తాజాగా ఎన్నికలు నిర్వహిస్తారా లేక పూర్తిస్థాయి పాలకవర్గం ఏర్పాటయ్యే వరకు తాత్కా లిక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారా అ న్న అంశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు ఊరట..

పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

జనవరి 4 వరకు ఆలస్య రుసుముతో చెల్లింపులకు ఛాన్స్
ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఫీజు మినహాయింపు
ఆన్‌లైన్‌లో మాత్రమే ఫీజు చెల్లించాలని స్పష్టీకరణ

హైదరాబాద్,నవంబర్,16 : తెలంగాణలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు (ఎస్ఎస్సీ 2027) రాయబోయే విద్యార్థులకు పాఠశాల విద్యాశాఖ కీలక సమాచారం అందించింది. పరీక్ష ఫీజు చెల్లింపు గడువును పొడిగిస్తూ, సవరించిన నూతన షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఫీజు చెల్లింపు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం.. ఎలాంటి ఆలస్య రుసుము (లేట్ ఫీజు) లేకుండా నవంబర్ 26 వరకు పరీక్ష ఫీజును చెల్లించవచ్చు. ఆ గడువు ముగిసిన తర్వాత రూ. 50 ఆలస్య రుసుముతో డిసెంబర్ 8 వరకు అవకా శం కల్పించారు. రూ. 200 అపరాధ రుసుముతో డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 21 వరకు, రూ. 500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 23 నుంచి జనవరి 4 వరకు ఫీజు చెల్లించేందుకు వెసులుబాటు కల్పించారు. రూ. 125 ఫీజుగా నిర్ణయిం చారు. మూడు సబ్జెక్టుల వరకు మాత్రమే రాసేవారు రూ. 110 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ కోర్సు విద్యార్థులు రెగ్యులర్ ఫీజుకు అదనంగా మరో రూ. 60 చెల్లించాలి. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులకు పరీక్ష ఫీజు నుంచి పూర్తి మినహాయింపు ఇచ్చారు. పరీక్ష ఫీజు చెల్లింపు విధానంపై విద్యాశాఖ స్పష్ట మైన మార్గదర్శకాలు జారీ చేసింది. మాన్యువల్ ఐఎఫ్ఎంఎస్ చలాన్లు లేదా బ్యాంకుల ద్వారా నేరుగా తీసే ఫిజికల్ చలాన్లను ఎట్టి పరిస్థితు ల్లోనూ ఆమోదించబోమని స్పష్టం చేసింది. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాలను పరిశీలించి, నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచించారు.



అండాల అక్రమ దందా కేసు..

చంచల్‌గూడ జైలుకు నిందితుల తరలింపు

హైదరాబాద్,నవంబర్,16 : నగరంలో సంచలనం సృష్టించిన అక్రమ అండాల సేకరణ కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంత మైంది. ఇప్పటికే ఈ రాకెట్‌తో సంబంధం ఉన్న పలువురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, కోర్టు అనుమతితో విచారణ అనంతరం రిమాండ్‌పై ఇవాళ మధ్యాహ్నం చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ దందా వెనుక ఉన్న అసలు సూత్రధారుల గుట్టురట్టు కావడంతో, పలువురు సెంటర్ల నిర్వాహకులను అరెస్ట్ చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. పోలీసుల దాడులు ముమ్మరం కావడంతో, ఈ అక్రమ దందాతో సంబంధం ఉన్న పలువురు సెంటర్ల నిర్వాహకులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ప్రాథమిక విచారణలో నగరంలోని మొత్తం 7 ఐవీఎఫ్ సెంటర్లలో తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనలు, అక్రమాలు జరిగినట్లుగా పోలీసులు బలంగా అనుమానిస్తున్నారు.



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి...

సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్...

బెల్లంపల్లి(డీకే చాటింపు) విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలని సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. సోమవారం బెల్లంపల్లి రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో ఏ విన్నార్ నెవర్ కిట్స్, ఏ క్విట్టర్ నెవరు వీన్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు ను, పద్మశాలి భవన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తు పై ఆలోచనతో ముందుకు వెళ్లాలి, ఎందరో మహానుభావులు పట్టుదలతో అనేక అవరోధాలు చేధించారు,వారిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు ను తీర్చి దిద్దుకోవాలి, చదువుతో అనుకున్నది సాధించినప్పుడే విజయం సాధించినట్లు, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జీవితంలో ఎదుఒక్కటి సాధించాలనే సంకల్పంతో ముందుకు వెళ్ళాలి చదవు పై శ్రద్ధ తో జీవితంలో ఏదో ఒక్కటి సాధించాలనే సంకల్పంతో విద్యార్థులు వారి జీవితాలను యుద్ధంల మలచుకోవాలని అన్నారు. కొంతమంది విద్యార్థులు చదువుకొనే సమయంలో ప్రేమలో పడి వారి జీవితాలను కోల్పోతున్నారు, నిజమైన ప్రేమ అనేది తల్లిదండ్రులు మనపై చూపించేది, నా పిల్లలు ఉన్నత స్థాయిలో చూడాలని అనేక కష్టాలు పడుతూ పిల్లలకు వారి కష్టాలను తెలియకుండా పిల్లలపై అనేక ఆశలు పెట్టుకొని ఉన్నత చదువులు



సాధిపిస్తారు, విద్యార్థి వయస్సు జీవతం కోసం ఏమి తెలియదు, జీవితంలో ఎదోఒక్కటి సాధించినప్పుడే మనం తల్లిదండ్రుల కు మనం ఇచ్చే గౌరవం. తల్లిదండ్రులతో అబద్దం ఆడటం కూడా చెడు వ్యసనాలలో ఒక భాగం అలా కాకుండా నిజం మాట్లాడుతూ తల్లిదండ్రులకు అనుగుణంగా ఉండాలి అన్నారు. రూరల్ సీఐ హనుక్, ఎస్సై లు తిరుపతి, ఎంఈఓ పోచయ్య,రామకృష్ణ,సిబ్బంది, పాల్గొన్నారు

ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా ఫిర్యాది దారులనుండి 43 ఫిర్యాదులను స్వీకరిం చిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 16 (డీకే చాటింపు): నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగింది. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారు లకు పలు సూచనలు చేయడమైనది. సోమ వారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోనివివిధ ప్రాంతా ల నుండి వచ్చిన ఫిర్యా దు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కా రం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరి ష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండాఎలాంటి, పైర వీలులేకుండా స్వచ్ఛం దంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్క రించుకునేలా, పోలీసు లు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, తెలి యజేశారు.ప్రజా సమ స్యలు



పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంద్వారా సమస్యలు పరిష్కా రిస్తున్నాముఅని తెలి యజేశారు.వివిధ ఫిర్యాదులకు సంబం దించిన 43 ఫిర్యాదు లను స్వీకరించారు.

బిసి సంక్షేమ సంఘం మండల కమిటీ నియామకం అధ్యక్షుడుగా శ్రీరామోజు రాజ్ కుమార్



చిగురు మామిడి (డీకే చాటింపు) కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన చిగురుమామిడి మండల బీసీ సంక్షేమ సంఘం పూర్తిస్థాయి మండల కమిటీ నియామకం మరియు కరీంనగర్ లో నవంబర్ 26న జరిగే భారీ బహిరంగ సభ కోసం సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, రంగు సంపత్ బిసి సంక్షేమ సంఘం జిల్లా యువజన కార్యదర్శి మరియు కొండాపురం గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గార్లు హాజరై చిగురుమామిడి మండల అధ్యక్షునిగా శ్రీరామోజు రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా గట్టు ప్రశాంత్ ఉపాధ్యక్షులుగా పొగాకుల రమేష్, పిల్లి తిరుపతి కోశాధికారిగా పెసరి శ్రీనివాస్ కార్యదర్శులుగా అనుపోజు బాలకృష్ణమాచారి, బరిగల మధుకర్, నిలిగొండ కిషన్ సోషల్ మీడియా ఇన్చార్జిలుగా గుజ్జుల రాజకుమార్ పచ్చిమట్ల రాజ్ కుమార్, బొల్లి అనిల్ కుమార్, కూన అనిల్ కుమార్ యూత్ అధ్యక్షులుగా గుడిసె మల్లికార్జున్



ప్రధాన కార్యదర్శిగా గంగుల లింగయ్య ఉపాధ్యక్షులుగా కొత్తపెల్లి శ్రీకాంత్, కూన సురేష్ విద్యార్థి కమిటీ అధ్యక్షులుగా కనివేని జితేందర్ ప్రధాన కార్యదర్శిగా కొత్తపెల్లి వినోద్ కుమార్ చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులుగా సిరవేణి సంపత్ ప్రధాన కార్యదర్శిగా పోతర్ల శివాంజనేయులు కార్యదర్శిగా నిలిగొండ దశరథం జిల్లా కమిటీ సభ్యులుగా మూల శ్రీనివాస్ కూరేళ్ల కిషోర్ లను నియమించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కార్యదర్శి గందె రమేష్ జిల్లా కార్యదర్శి చెల్పూరి విష్ణుమాచారి సొసైటీ డైరెక్టర్ బొమ్మగాని పరశురాములు గ్రామ శాఖల అధ్యక్షులు బరిగెల సదానందం, పెసరి శ్రీనివాస్, కందుకూరి శ్రీనివాస్, దంచనోజు చంద్రశేఖర్ పెసరు మొగిలి, మూసాపూరి సంపత్, చెరుకు చిన్న సమ్మయ్య, పాండు, బొల్లి రమేష్, రాజయ్య, గంగుల ఐలయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు ముఖ్య అతిథులు మాట్లాడుతూ బీసీల రాజకీయ ఉద్యోగ వాటాకై జరుగుతున్న పోరాటంలో భాగంగా నవంబర్ 26న కరీంనగర్ లో జరిగే బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో మండల బీసీలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం - ఆటో కార్మికులకు స్వీట్ల పంపిణీ

దెంది శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్.బి. నగర్ ఆటో స్టాండ్‌లో ఘనంగా సంబరాలు

ఎల్బీనగర్ నవంబర్ 16 (డీకే చాటింపు) ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ వారి సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, దెంది శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్.బి. నగర్ ఆటో స్టాండ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆటో కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దెంది శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ఆటో కార్మికులు నిత్యం కష్టపడి ప్రజలకు రవాణా సేవలు అందిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, అలాంటి కష్టజీవులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం ఎంతో అభినందనీయమని అన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఆటో కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. కార్మికుల కష్టాలను గుర్తించి, వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో శ్రీకాంత్, విష్ణు, వెంకటేష్, రాజు, జహంగీర్, మహేష్, లక్ష్మణ్ తదితర ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం -- కార్మికుల అభ్యున్నతే మా సంకల్పం!

ఓల్డ్ ఈజ్ గోల్డ్.....!

ప్రాచీన నాటక కళకు సంగెం గ్రామ సర్పంచ్ చేయూత..

'జాంబవంతుని కథ' ప్రదర్శనకు రూ. 50 వేల ఆర్థిక సాయం- స్టేజి నాటక ప్రదర్శనకు ముందుకొచ్చిన సంగెం గ్రామస్తులు-నిర్వాహకులకు రూ. 50 వేలు అందజేసిన సర్పంచ్ గన్నోజు వేణుగోపాల్ చారి

రంగారెడ్డి, నవంబర్ 16 (డీకే చాటింపు) ఆధునిక కాలంలో కనుమరుగవుతున్న ప్రాచీన కళలను ప్రోత్సహించేందుకు కేశంపేట మండలం, సంగెం గ్రామ సర్పంచ్ గన్నోజు వేణుగోపాల్ చారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలో నిర్వహించనున్న సింధోల్ల 'జాంబవంతుని కథ' స్టేజి నాటక ప్రదర్శన కోసం ఆయన తన వంతు సహాయంగా నిర్వాహకులకు రూ. 50,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేణుగోపాల్ చారి మాట్లాడుతూ.. తాము చిన్నతనంలో ఇలాంటి స్టేజి నాటకాలను ఎంతో ఆసక్తిగా చూసేవారమని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇంత సుదీర్ఘ కాలం తర్వాత గ్రామస్తులంతా కలిసి మళ్ళీ స్టేజి నాటక ప్రదర్శనకు పూనుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఆనాటి కళా ప్రదర్శనలు ఎంతో మధురమైనవని పేర్కొంటూ, "ఎంతైనా ఓల్డ్ ఈజ్ గోల్డ్" అని నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రాచీన కళారూపాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో



దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారీ ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించిన సర్పంచ్ వేణుగోపాల్ చారికి నాటక నిర్వాహకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఖేలో ఇండియాకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

(డీకే చాటింపు,హైదరాబాద్):డిసెంబర్ 11నుంచి 22 వరకు రాష్ట్రంలో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్-- 2026 జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల్లో సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లు, జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లను ఆదేశించారు. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జూమ్ ద్వారా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఖేలో ఇండియా క్రీడా పోటీల నిర్వహణపై జిల్లా కలెక్టర్లకు, అధికారులకు తగు దిశా నిర్దేశనం చేశారు.ఈ క్రీడా పోటీలు హైదరాబాద్ తో పాటు హనుమకొండ, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ లో సుమారు 8,000 మంది క్రీడాకారులు, ఇతర ప్రతినిధులు పాల్గొననున్న ఈ క్రీడా సంబరాలకు విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు నేడు ఆయన జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఖేలో ఇండియా క్రీడలపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ముఖ్యమైన కూడళ్లు, బహిరంగ ప్రదేశాల్లో హోర్డింగులు, బెలూన్లు తో క్రీడల మస్కట్, లోగోల పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, ముఖ్యంగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, కాజీపేట తదితర రైల్వే స్టేషన్లు,



నగరంలోని సెంట్రల్ బస్ స్టేషన్లలో ప్రత్యేక ప్రచార ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. క్రీడల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేలా టార్చ్ ర్యాలీలను కూడా నిర్వహించాలని సూచించారు.ప్రభుత్వ యువజన, క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, క్రీడా శాఖ యం.డి సోనీ బాలా దేవి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి, డైరెక్టర్ (మీడియా అండ్ కమ్యూనికేషన్స్) శ్రీరామ్ కర్రి, జీహెచ్ఎంసీ కమిషనర్, మల్కాజిగిరి మున్సిపల్ కమీషనర్, ఆయా జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

విధులకు హాజరైనఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు

-ఎన్‌హెచ్‌ఎం కమిషనర్‌తో జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో సమ్మె విరమణ... -33 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన ఉద్యోగులు... -ఐదుగురు సభ్యుల కమిటీతో మూడు నెలల పాటు సమగ్ర అధ్యయనం చేయాలని కమిషనర్ నిర్ణయం... -నారాయణపేట జిల్లాలో సమ్మెను విరమించిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు...

నారాయణపేట,(డీకే చాటింపు): తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 33 రోజులుగా నిరంతరంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు విరమించి సోమవారం వీధుల్లో చేరారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించి కమిషనర్‌తో నిర్వహించిన చర్చలు ఫలప్రదం కావడంతో ఈ ఉద్యోగులు తమ సమ్మెను తాత్కాలికంగా విరమించి తిరిగి విధుల్లో చేరాలని నిర్ణయించుకున్న విషయం పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా సమ్మెలో ఉన్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరూ సోమవారం విధులకు హాజరయ్యారు. దాంతో ఆయా ఆరోగ్య కేంద్రాల్లో పేషంట్లకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు లభించాయని చెప్పవచ్చు. ఈ సమ్మెలో కిందిస్థాయి ఉద్యోగులతో పాటు డాక్టర్లు కూడా పాల్గొనడంతో ఈ సమ్మె కాలంలో పేషెంట్లకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు లభించలేదు.సోమవారం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరూ వీధులకు హాజరు కావడంతో పేషంట్లను డాక్టర్లు పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. నారాయణపేట జిల్లాలో దాదాపు 200 మందికి పైగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లి తిరిగి విధులకు హాజరయ్యారు. వీరు గత 33 రోజులుగా జిల్లాలో నిరవధిక సమ్మెను కొనసాగించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర నిరవధిక రిలే దీక్షలు కొనసాగింది. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు ఐదుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి,మూడు నెలల పాటు ఉద్యోగుల సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఎన్‌హెచ్‌ఎం కమిషనర్




నిర్ణయం తీసుకున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ నిర్ణయంతో ఉద్యోగుల్లో కొంతమేర ఆశాభావం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం యూనియన్ జిల్లా అధ్యక్షులు కాశపోగు ప్రసాద్ మాట్లాడుతూ కమిషనర్‌తో జరిగిన చర్చల్లో ఉద్యోగుల సమస్యలపై సానుకూల నిర్ణయం రావడంతో 33 రోజులుగా కొనసాగిన రిలే నిరాహార దీక్షలకు తాత్కాలికంగా ముగింపు పలికినట్లు తెలిపారు. కమిషనర్ ఇచ్చిన హామీ మేరకు ఐదుగురు సభ్యుల కమిటీ మూడు నెలల పాటు సమగ్రంగా అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లాలో పనిచేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరూ తిరిగి విధుల్లో చేరినట్లు తెలిపారు.

టీచర్స్ కాలనీ ఫేజ్-1, విశ్వేశ్వరయ్య కాలనీలకు సంయుక్తంగా

దాదాపు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన సుందరమైన పార్కును ప్రారంభించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, నవంబర్ 16 (డీకే చాటింపు) ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేజ్-1, విశ్వేశ్వరయ్య కాలనీలకు సంయుక్తంగా దాదాపు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన సుందరమైన పార్కును ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. సుమారు పది సంవత్సరాల క్రితమే ఈ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ, కొందరు వ్యక్తులు ఈ స్థలంలో పార్కు నిర్మించకూడదంటూ కోర్టును ఆశ్రయించి కేసు వేయడంతో పనులు కొంతకాలం నిలిచిపోయాయని తెలిపారు.అయినప్పటికీ పట్టువదలని విక్రమార్కుడిలా ఈ స్థలంలో పార్కును నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ముందుకు సాగామని చెప్పారు. చివరకు అన్ని న్యాయపరమైన అడ్డంకులను అధిగమించి, స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా అత్యంత సుందరమైన పార్కును నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు.అభివృద్ధి పనులను కొంతకాలం మాత్రమే అడ్డుకోగలరు.. కానీ చివరకు న్యాయమే గెలుస్తుంది అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. ప్రజల అవసరాలే లక్ష్యంగా ఎలాంటి అడ్డంకులు ఎదురైనా అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్, హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి, నాగిరెడ్డి కాలనీవాసులు భూపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, యాదగిరి, కరుణాకర్, ప్రతాప్, ప్రసాద్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, అమర్ యాదవ్ గార్లు తదితరులు పాల్గొన్నారు.



డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
మంగళవారం,నవంబర్,17, 2026

తెలుగు రాష్ట్రాలకు పంగనామాలు..!

'అంతన్నాడు ఇంతన్నాడే గంగరాజు.. నట్టేట్లో ముంచేశాడే గంగరాజు' అన్న నానుడి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌ను చూసిన తెలుగు ప్రజల మనస్థితిని అచ్చుగుద్దినట్లుగా ప్రతిబింబిస్తోంది. ఆశలు, హామీలు, మాటల మాయాజాలం మధ్య చివరికి చేతిలో మిగిలిందేమిటంటే.. నిర్లక్ష్యం, వివక్ష, ప్రాంతీయ అన్యాయం. రూ.45.48 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో దేశ అభివృద్ధి పేరుతో రంగరించిన గణాంకాల మధ్య, రెండు తెలుగు రాష్ట్రాల అవసరాలు మాత్రం పూర్తిగా అదృశ్యం అయ్యాయి.. ఈ బడ్జెట్ కేవలం ఆర్థిక పత్రం కాదు.. తెలుగు రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న రాజకీయ వైఖరికి స్పష్టమైన ప్రతిబింబం. ఇక తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించడంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, జీహెచ్ఎంసీ పరిధిలో అభివృద్ధి పనులు, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు కేంద్రం సహకారం లభించలేదు.అలాగే 10,000 కోట్ల బయోఫార్మా శక్తి పథకంలో, జీనోమ్ వ్యాలీ వంటి బలమైన బయోఫార్మా వ్యవస్థ, టీకా తయారీలో తెలంగాణ కీలక పాత్ర ఉన్నప్పటికీ రాష్ట్రానికి అవకాశం కల్పించలేదు.. ఇక ఎలక్ట్రానిక్ భాగాల తయారీ, కెమికల్ పార్కులు, స్పోర్ట్స్ గూడ్స్ తయారీ, ఆరెంజ్ ఎకానమీ, మెడికల్ వాల్యూ హబ్స్, అంతర్గత జల మార్గాలు, సెమికండక్టర్‌ల అభివృద్ధి వంటి రంగాల్లో కూడా తెలంగాణను పక్కన పెట్టారు.. సింగరేణి బొగ్గు ప్రాంతంలో అరుదైన ఖనిజాల ఆనవాళ్లు ఉన్నప్పటికీ, వాటి అన్వేషణ ప్రాజెక్టుల్లో సైతం రాష్ట్రానికి చోటు కల్పించలేదు.. అభివృద్ధి కార్యక్రమాల కోసం 4% ఆర్థిక లోటు అనుమతి ఇవ్వాలని తెలంగాణ విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించగా, తెలంగాణకు మాత్రం 4.3% లోటు కొనసాగించాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని కోరుతూ, రాజకీయాలకు అతీతంగా తెలంగాణకు చెందిన ఎంపీలందరూ కలిసి ప్రధాని నరేంద్ర మోడీని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలవాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఇక బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ లేవు.. విశాఖ ఎకనామిక్ జోన్‌కు ?5,000 కోట్లు కోరినా, బడ్జెట్‌లో చూపించలేదు. పోలవరంకు క్రితం బడ్జెట్ మరణ శాసనం రాస్తే దాన్ని సవరించు కోలేదు.. 150 అడుగుల ఎత్తున పూర్తిస్థాయిలో నీరు నిలబెట్టి, 960 ఓచి దాదాపుగా పూర్తయిన పవర్ ప్రాజెక్టు నడవాలంటే అవసరం, పునరావాసం పూర్తి ప్యాకేజీకి ఇంకా ఇవ్వాల్సిన దాదాపు 37 వేల కోట్లలో ఒక్క రూపాయి ఈ బడ్జెట్లో పెట్టలేదు.. ఇక అమరావతి పునర్నిర్మాణం ఇతర కొన్ని నగరాల అభివృద్ధి పథకంలో భాగమే ?1,128.91 కోట్లు.. (ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ కోసం ?432.09 కోట్లు. పట్టణ తాగునీరు, మురుగు నీటి వ్యవస్థలకు ?800 కోట్లు. రోడ్లు, వంతెనలు అభివృద్ధికి ?350 కోట్లు, గ్రామీణ రహదారుల అభివృద్ధికి ?500.99 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి ?155.32 కోట్లు సెవరేజ్ వర్క్స్‌కు) ప్రత్యేక గ్రాంట్‌తో కాకుండా అమరావతి అప్పులతో కట్టుకోవాలి. దీనిపై గట్టిగా మాట్లాడే ఒక్క రాజకీయ నాయకుడు కూడా కనపడటం లేదు. అలాగే పులికాట్ సరస్సు వద్ద బర్డ్-వాచ్ ట్రైల్స్ అభివృద్ధికి కేటాయింపులు లేవు.. విభజన హామీల ప్రకారం పారిశ్రామిక ప్రోత్సాహకాలు, నిధులు దక్కకపోగా, 15 లక్షల మంది యువత పారిశ్రామికవేత్తలుగా మారే అవకాశాలను గుజరాత్ వంటి ఇతర రాష్ట్రాలకు తరలించుకుపోతున్నారు, ఏపీలో పక్షుల పరిశీలన (బర్డ్ వాచింగ్) వంటి పనులు చూసుకోమంటున్నారు. డేటా సెంటర్ టాక్స్ హాలిడే పేర 2047 వరకూ ఆదానికి కట్టబెట్టారు. (విశాఖ/అనకాపల్లి ?22,002 కోట్ల ప్రాజెక్ట్)కు డైరెక్ట్ లాభం15% సేఫ్-హార్బర్ రేట్ ద్వారా రైడెన్ ఇన్ఫోటెక్‌కు చేకూరనుంది. గంగవరం పోర్ట్, సాగర్‌మాలా ఎక్స్‌పాన్షన్‌లో ఉత్తర తీర పోర్టులకు ప్రాధాన్యత. రేర్ ఎర్త్ మినరల్స్ ఎగుమతులకు ప్రత్యేక ఉపయోగం కల్పించారు. నక్కపల్లి పోర్టు గుజరాతి వ్యాపారి మిట్టల్ (మెటల్స్/)గ్ ఎలక్ట్రోలైజర్ మాన్యుఫాక్చరింగ్ ఇన్సెంటివ్స్, రేవు అనుబంధంగా స్టీల్ మెటల్ ఎగుమతులకు లాభం చేకూర్చే విధంగా ప్రణాళిక రూపొందించారు..




అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.....





జనగామ/జఫర్ గడ్ నవంబర్ 16డీకే చాటింపు జిల్లా ప్రతినిధి అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. సోమవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని జఫర్‌గఢ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన చేయూత నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జఫర్‌గఢ్, ఐనవోలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 32 మంది లబ్ధిదారులకు రూ.13.53 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు, మరో ఐదుగురికి రూ.1.41 లక్షల ఆర్థిక సాయం, 37 మందికి రూ.37.04 లక్షల విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.జఫర్‌గఢ్ మండలంలో కొత్తగా ఐదు కేటగిరీల కింద 717 మందికి చేయూత పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. వీరిలో 168 మంది దివ్యాంగులు, 27 మంది ఒంటరి మహిళలు, ఆరుగురు పెళ్లికాని మహిళలు, 105 మంది గీత కార్మికులు, ఒక చేనేత కార్మికుడు, 410 మంది వితంతువులు ఉన్నారని వివరించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళా సాధికారతకు ప్రాధాన్యమిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న పింఛన్లకు అదనంగా కొత్తగా సుమారు 4.5 లక్షల మందికి పింఛన్లు మంజూరు చేస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల సంక్షేమం, అన్ని వర్గాల అభ్యున్నతేనని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రెండు విడతల్లో 8 లక్షల ఇళ్లను మంజూరు చేశామని, సన్నబియ్యం పంపిణీ ద్వారా కోటి పది లక్షల మందికి లబ్ధి చేకూరుతోందని చెప్పారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని అన్నారు.మహిళా సంఘాలను ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దడంతో పాటు సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తోందని వివరించారు. అర్హత ఉండి పింఛన్లు రాని వారు ఆందోళన చెందవద్దని, స్థానికంగా ప్రత్యేక కేంద్రాల ద్వారా దరఖాస్తుల్లోని లోపాలను సరిచేసి అర్హులందరికీ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. కొత్తగా పింఛన్లు మంజూరైన వారి ఖాతాల్లో ఈ నెల 19న నగదు జమ అవుతుందని తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ.2 వేల కోట్ల నిధులు సమకూరాయని ప్రశంసించారు. డిగ్రీ కళాశాల,100 పడకల ఆసుపత్రి, దేవాదుల నీటితో సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేస్తున్న కృషిని అభినందిస్తూ, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే, ఎంపీ నిధుల నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ 2022 నుంచి కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేదలకు ప్రభుత్వం తాజాగా అవకాశం కల్పించిందన్నారు. గ్రామాల్లో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు పింఛన్ల కోసం పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి రాష్ట్రవ్యాప్తంగా కొత్త పింఛన్లు మంజూరు చేశారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 44.50 లక్షల పింఛన్లకు అదనంగా 4.63 లక్షల కొత్త పింఛన్లు కలిపి దాదాపు 45 లక్షల మందికి పైగా లబ్ధి చేకూరుతోందని, ఇందుకోసం ఏటా రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.అర్హత ఉండి పింఛన్ రాని వారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అధికారులు పరిశీలించి అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తారని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలును చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని, ప్రజలు వాస్తవాలను గుర్తించాలని కోరారు.గతంలో లేని విధంగా కోటి పది లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ, 8 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రైతు భరోసా, ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాళ్లతో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను ఆపకుండా కొనసాగిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించి, కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా ఆర్థిక సాయం అందించనున్నట్లు వెల్లడించారు.స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో గత మూడేళ్లలో సుమారు రూ.1,600 నుంచి రూ.1,800 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని తెలిపారు. జఫర్‌గఢ్ మండలంలోని కొండైచెర్ల వద్ద రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మరో రూ.200కోట్లతో దేవాదుల ఆరో ప్యాకేజీ పనులు చేపడుతున్నట్లు వివరించారు. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి ఓబ్లాపూర్ క్రాస్ వరకు రహదారి విస్తరణ, జఫర్‌గఢ్‌లో నాలుగు వరుసల రహదారి, జఫర్‌గఢ్ నుంచి సూరారం మీదుగా హిమ్మత్‌సగర్ వరకు ఆరు కిలోమీటర్ల ఆర్‌అండ్‌బీ రహదారికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు.పలు హ్యామ్ రహదారుల పనులకు టెండర్లుపూర్తయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.32 ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలతో తనకు అనుబంధం ఉందని, ప్రజాసేవలో ఎప్పుడూ అవినీతికి తావివ్వలేదని కడియం శ్రీహరి పేర్కొన్నారు. గతంలో దీర్ఘకాలం అధికారంలో ఉన్నవారు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు, ప్రస్తుత అభివృద్ధి పనులను ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు,రెవెన్యూ అధికారులు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అక్షర యజ్ఞం..పంప భారత అనువాదం



పంప మహాకవి కన్నడ భాషలో రాసిన భారతం 500-600 పేజీలు కాగా, తెలుగు భాషలో 1,800 పేజీలతో వెలువడింది. దీనిని ఒక అక్షర యజ్ఞంగానే భావించక తప్పదు. ఎందుకంటే.. అనంతపూర్‌కు చెందిన డాక్టర్ జోస్యుల సదానంద శాస్త్ర పంప భారతాన్ని కన్నడ భాష నుండి తెలుగు భాషలోకి (విక్రమార్జున విజయం) పేరిట అనువాదం చేయడంలో ఎంత సాహసించారో మాటల్లో చెప్పనలవి కాదు. 1,100 ఏండ్ల క్రితం కన్నడంలో రాసిన ఈ పుస్తకాన్ని ఎవరూ తెలుగు భాషలోకి తీసుకురాలేకపో యారు. ఈ పుస్తకంలో ప్రతి పదానికి అర్థం సవివరంగా పేర్కొన్నారు. పంపన కవి రాసిన భారతం అనువాదం బృహత్ ప్రయత్నమనే చెప్పకతప్పదు. ఈ బృహత్ యజ్ఞంలో జోస్యుల సదానంద శాస్త్రతో పాటు ఉభయభాషా విశారదులైన అనంతపూర్ శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం విశ్రాంత కన్నడ ఆచార్యులు డా కే .శేష శాస్త్రి, బెంగళూర్‌లోని ఆచార్య పాఠశాలకు చెందిన పండితులు డా కే ఆర్ గణేష్, శతావధాని డా ఆర్ గణేష్ తమ వంతు పాత్ర పోషించారు. తొంభై ఏండ్ల వయసులో ఉన్న అంతర్జాతీయ సాహిత్యమూర్తి హంపన కూడా తాను వేయించిన పంపన చిత్రాలు అందించి సాయం చేశారు. తెలుగు భాష పట్ల ఆయనకు ఉన్న గౌరవం .. తెలుగు ప్రజావళి పట్ల ఆయనకు ఉన్న అభిమానం వేనోళ్ల కొనియాడ దగినది. తెలుగు సాహిత్య వికాసానికి తొలినాటి పునాదులు వేసిన పంపన కృషి మరొకసారి వెలుగులోకి వచ్చి, ఆయనకు తగిన గుర్తింపు, గౌరవం ఇప్పుడైనా తెలుగు సాహితీ లోకంలో దక్కాల్సి ఉంది.

బోధన్ ప్రాంతం మీద 30-50 పేజీలు: ఎప్పుడూ మూలాల్లోకి చూడాలి అని డా నాళేశ్వరం శంకరం అంటూ ఉండేవారు. బోధన్ చరిత్ర ఎంతో గొప్పది. అందుకే ఎప్పుడో 1,100 ఏండ్ల క్రితం రాసిన విక్రమార్జున విజయంలో బోధన్ ప్రాంతం మీద 30-50 పేజీలు ఉన్నాయంటే కుతూహలం కలిగింది. ఎన్నో ఏండ్లు ఆ పుస్తకాన్ని అనువాదం చేయించాలని తపన పడ్డాను. చివరికి అనంతపూర్‌లో జోస్యుల సదానంద శాస్త్రని సంప్రదించాను. అసలు పంపనే పూని జోస్యుల సదానంద శాస్త్రతో రాయించుకున్నాడా అనిపించేంత గొప్పగా శాస్త్ర ఈ పంప భారతం కన్నడ నుండి తెలుగు భాషలోకి అనువాదం చేశారు. కథా సారాంశం: 14 అశ్వాసాలు ఉన్న ఈ 1,800 పేజీల పుస్తకం కన్నడ నుండి తెలుగులోకి అనువాదమైంది.

పంపన 9 శతాబ్దంలో రాసిన విక్రమార్జున విజయాన్ని తెలుగులోకి తీసుకురావటానికి ప్రథమ అడ్డంకి భాష, వర్ణనలు, పాత్ర చిత్రణ, రసపోషణ, ఛందస్సులు. ఎన్నో తరాల కిందటి పుస్తకం ఇది. భరతవంశ పుట్టుక నుండి మొదలైన ఈ కథ ఒకే వంశానికి చెందిన కొన్ని తరాల కథ. ముఖ్య ప్రాధాన్యం కురుపాండవ జననం ..రాజ్యాధికారం కోసం జరిగిన ఘర్షణలు, చివరికి కురుక్షేత్ర సంగ్రామం.. శూరుల శౌర్యాలు.. యోధుల మరణాలు.. మరణించినవారి ఉత్తరక్రియలు.. వ్యూహాలు.. ప్రతివ్యూహాలు చివరికి కడుపు కోతలు.. అంతిమంగా కౌరవుల పతనం..

పాండవుల విజయం.. సుభద్ర అర్జునుల పట్టాభిషేకం.. కుంతి, గాంధారి, ధృతరా(ష్ట్రలు తపోవనానికి తరలిపోవటంతో కథ ముగుస్తుంది. స్వర్గారోహణ పర్వం మాత్రం ఉండదు. అర్జునుని నామకరణంలో అరికేసరి బిరుదులన్నీ అర్జునుని పేర్లుగా రాయటం, భారతంలో ఎవరినీ తలవకు.. కర్ణుని తలుచుకో.. భారతం కర్ణ రసాయనం అంటాడు పంపన.

ప్రజాసేవే పరమార్థమైన మహా దాత!



చింతలపాటి సీతా రామచంద్ర వరప్రసాద మూర్తిరాజు ప్రముఖ గాంధేయవాది. స్వాతంత్ర్య సమరయోధులు. వందలాది ఎకరాలు దానం చేసిన దాత...సర్వోదయ ఉద్యమానికి చేయూత...ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక...అక్కా పరిశ్రమకు ఆద్యుడు.. విద్యాదాత, అభినవ భోజుడు, గాంధేయవాది, సర్వోదయ నాయకుడు. పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ ప్రముఖుడు. ఆయన కొల్లేరు రాజుగా గుర్తింపు పొందారు.చిన్ననాటనే రాజకీయాల్లో ప్రవేశించి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక య్యారు. 1952 నుంచి 1982 వరకు తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, పెంటపాడు నియో జకవర్గాల నుంచి పోటీ చేసి గెలు పొందారు. పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్కెటింగ, గిడ్డంగులు, దేవాదాయ శాఖ మంత్రిగా పని చేశారు. ప్రోటెం స్పీకరుగా కూడా పనిచేశారు.మూర్తిరాజు తణుకు తాలూకా సత్యవాడలో 1919వ సంవత్సరం డిసెంబరు 16వ తేదీన . బాపిరాజు, సూరాయమ్మ దంపతులకు జన్మిం చారు. మగపిల్లలు పుట్టలేదని శ్రీరాముడిని వేడుకుంటూ భద్రా చలం శ్రీరాముని దర్శించారు.. భక్తి ప్రపత్తుల ఫలితంగా పుట్టినందున ఈయనకు సీతారామచంద్ర వర ప్రసాద మూర్తిరాజు అని నామ కరణం చేశారు. మూర్తిరాజుగారి బాల్యం కొంతమేర సత్యవాడలోనే గడిచింది. తరువాత నారాయణ పురంలో ఉండేవారు. ఇంటికి సమీపంలో గోదావరి ఏలూరు కాలువ పక్కనే పాకలు వేయించి, వాటిలో వివేకా నంద మాధ్యమిక పాఠశాలను బాపిరాజు తమ స్వంత యాజమాన్యంలో నిర్వహించేవారు. మూర్తిరాజు ఆ పాఠశాలలోనే మాధ్యమిక విద్య పూర్తిచేసారు. ఎనిమిదవ తరగతి వరకు అక్కడే చదివారు. మిడిల్ స్కూల్లో పిల్లలు ఎవరూ చేరలేదు. ఊరూరు తిరిగి,పాఠశాలను నిలబెట్టడానికి బాపిరాజు చాలా శ్రమించారు. ప్రభుత్వ అనుమతిని కూడా తెప్పించారు. తన పక్క గ్రామమైన పెదనిండ్రకొలనులో పార్లమెంటు నమూనాలో గాంధీభవనం నిర్మించి ప్రజల స్మృతి పథం నుంచి మహాత్ముని చెరిగి పోకుండా చేశారు. సర్వోదయ ఉద్యమానికి ఊపిరులూదారు. 1955లో వినోభాబావే భూదానోద్యమంలో భాగంగా జిల్లాకు వచ్చినప్పుడు 100 ఎకరాల భూమిని దానం చేశారు. 1961లో ఉంగుటూరు మండలం నాచు గుంటలో అఖిల భారత సర్వోదయ సమ్మేళనం నిర్వహించారు. విద్యా రంగంపై తిరుగులేని ముద్ర: విద్యా రంగంలో మూర్తిరాజు తనదైన ముద్ర వేశారు. భీమవరం, ఏలూరు నగరాలకే పరిమితమైన విద్యను గ్రామీణ ప్రాంతాలకు తీసుకొచ్చిన ఘనత ఆయనదే. తాను ఎస్ఎస్ఎల్‌సీ వరకు చదివినా చదువు విలువ గుర్తించి ప్రతి ఒక్కరూ విద్యావంతులను చేయాలనే తపన పడేవారు. బాపిరాజు ధర్మసంస్థ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ఏర్పాటు చేశారు. వాటన్నింటికి దేశ నాయకుల పేర్లు పెట్టారు. కుటుంబంలో మహిళ చదువుకుంటే ఆ ఇల్లంతా విద్యావంతులవుతారనేది ఆయన దృఢ విశ్వాసం. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారు. కళల్ని సాహిత్యాన్ని ప్రేమించే మూర్తిరాజు కళాకారులకు ఎందరికో ఉపాధి చూపించారు. భూరి విరాళాలిచ్చి అభినవ భోజుడిగా పేరుపొందారు.. నేడు సినీరంగంలో ప్రముఖ హాస్య నటునిగా కొనసాగుతున్న ఎంఎస్ నారాయణ, పురాణ వ్యాఖ్యాత మైలవరపు శ్రీనివాసరావు ఆయన నెలకొల్పిన పాఠశాలల విద్యార్థులే. ప్రముఖ రచయిత, నటులు పరుచూరి గోపాలకృష్ణ ఆయన స్థాపించిన కళాశాలలో అధ్యాప కులుగా పనిచేశారు. మాజీ మంత్రులు దండు శివరామరాజు, మరో మాజీ మంత్రి కంతేటి సత్యనారాయణ రాజులు ఆయన శిష్యులే. శ్వాసకోశ, గుండె సంబంధ వ్యాధులతో 2012 నవంబర్ 12న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచారు.అందునిమిత్తం 40ఎకరాల భూమిని హామీ ఇవ్వ వలసి వచ్చింది. స్కూల్ లో లక్ష్మీపతి ప్రధానోపాధ్యాయులుగా, నరసింహాచార్యుల మంచి టీచర్లుగా ఉండేవారు. పాఠాలతోపాటు అనేక విషయాలు చెప్పేవారు. గాంధీ గురించి, ఆయన సిద్ధాంతాల గురించి హృదయానికి హత్తుకునేలా చెప్పేవారు. వాస్త వానికి వారివల్ల దేశభక్తి అంటే ఏమిటో, ప్రజాసేవ అంటే ఏమిటో మూర్తిరాజుకి తెలిసింది. మూర్తిరాజు తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారు. చిన్నతనంలోనే మహాత్మాగాంధీ ప్రభావం ఆయనపై పడి, చివరి వరకు నిజమైన గాంధేయవాదిగానే ఉన్నారు. మహాత్మాగాంధీ దేశ పర్యటనలో భాగంగా 1929లో జిల్లాకు వచ్చినప్పుడు చేబ్రోలు రైల్వేస్టేషనులో ఆయనను చూశారు. అప్పటి నుంచి గాంధీ మార్గంలోనే నడిచారు. గాంధేయ వాదిగా ముద్ర వేసుకొని సత్యం, అహింస, స్వదేశీ విధానాలను తాను ఆచరించడమే కాకుండా జిల్లా వ్యాప్తంగా వాటికి విశేష ప్రచారం కల్పించారు. మాంసా హారానికి దూరంగా ఉన్నారు. చిన్నతనం నుంచే ఖద్దరు వస్త్రాలను ధరించడం మొదలు పెట్టారు.

అనేక మంది రాజకీయనాయకుల సభలకు హాజరయ్యేవారు. బాబూ రాజేంద్రప్రసాద్, జయప్రకాశ్ నారాయణ తణుకు వచ్చినపుడు, టౌన్ హాల్ లో బహిరంగ సభలు జరిగాయి. వారి ఉపన్యాసాలు మూర్తిరాజుని ఎంతగానో ఆకట్టుకోగా స్నేహితులలో కలిసి విద్యార్థి కాంగ్రెస్ ను ఏర్పాటు చేసారు. ఆయనను అధ్యక్షుడుగా ఉండమన్నారు. కార్యదర్శికి బాధ్యత ఎక్కువ కాబట్టి కార్యదర్శి పదవిని ఎంచుకున్నారు.

20న ధ్వజస్థంభ ప్రతిష్ట



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 16(డీకే చాటింపు):డిచ్ పల్లి మండలం లోని మెంట్రాజ్ పల్లి గ్రామ శివారున గల రాంపోల్ హనుమాన్ ఆలయం వద్ద ఈ నెల 20నధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్ర మాన్ని నిర్వహించ నున్నారు.అనంతరం "మహా అన్న ప్రసాదం" ఏర్పాటు చేసారు.భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి సేవలో పాల్గొనాలనిపూజారి, నిర్వాహకులు కోరారు.

ఆర్మూర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేయూత పెన్షన్ల పంపిణీ



ఆర్మూర్ విలేకరి నవంబర్ 16 (డీకే చాటింపు): సోమవారం రోజున ప్రభుత్వం మంజూరు చేసిన నూతన చేయూ త పెన్షన్ల పంపిణీ ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆధ్వర్యం లో వివిధ గ్రామాలలో పంపిణీ చేశారు. కార్య క్రమనికి అధికారులతో కలసిమాక్లూర్ మండల కేంద్రం లోని గా= గార్డెన్స్ వద్ద పాల్గొని లబ్ధిదారు లకు అందజేశారు. ఆలూర్ మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద పాల్గొని లబ్ధిదారు లకు అందజేస్తారు. మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామానికి చెందిన నాగంపేట (కొప్పెల) వారి వివాహ వేడుక కు ఆర్మూర్ పట్టణం లోని మీనాక్షి కన్వెన్షన్ హాల్లో పాల్గొని నూతన దంపతులకు ఆశీర్వదించారు. డొంకేశ్వర్ మండలం కేంద్రంలోని రైతు వేదిక వద్ద పాల్గొని లబ్ధిదా రులకు అందజేస్తారు. నందిపేట్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటే శ్వర గార్డెన్స్ డొంకేశ్వర్ బైపాస్రోడ్డువద్ద పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలుఅంద జేశారు. పెర్కిట్-ఆర్మూర్ లో గల జన ఔషది మెడికల్ ప్రారంభోత్స వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య..



బెల్లంపల్లి (డీకే చాటింపు)తాళ్ళ గురజాల మాజీ సర్పంచ్ గాజుల వెంకటేశం సోదరి చంద్రకళ మృతి చెందారు. వారి మరణ వార్త తెలిసిన వెంటనే మాజీ శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య వారి ఇంటికి వెళ్లి చంద్రకళ భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వెంకటేశం కుటుంబసభ్యులను ఓదార్చడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు నివాళులు అర్పించారు.

నాగోల్ చెరువులో ఘనంగా ఛట్ పూజ వేడుకలు

ఎల్బీనగర్, (డీకే చాటింపు) నాగోల్ చెరువు వద్ద బీహార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛట్ పూజ సమితి ఆధ్వర్యంలో ఛట్ పూజ వేడుకలను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛట్ పూజ ప్రాముఖ్యతను, సూర్య భగవానుడి ఆరాధన విశిష్టతను తెలియజేస్తూ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీహార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ మౌర్య , అసోసియేషన్ సభ్యులు, ఛట్ పూజ సమితి సభ్యులు, బీహార్‌కు చెందిన ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిప్రపత్తులతో బీహార్ సాంప్రదాయాల ప్రకారంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు.నాగోల్ చెరువు వద్ద పండుగ వాతావరణం నెలకొనగా, భక్తులందరూ కుటుంబ సభ్యులతో కలిసి సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని ప్రార్థించారు.



ఎంబీబీఎస్ విద్యార్థినిల వసతి గృహంలో షార్ట్ సర్క్యూట్

-కలెక్టరేట్ కు వెళ్లి వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థినులు... -కాలి బూడిదైన విద్యార్థుల సర్టిఫికెట్స్,ఆధార్ కార్డు,పాన్ కార్డు,స్టడీ బుక్స్,దుస్తులు, పర్సనల్ వస్తువులు... -వసతి గృహంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి... -పిడిఎస్యు డిమాండ్...-నారాయణపేటలో అగ్నిప్రమాదం...







నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లా కేంద్రంలోని(ఎంబీబీఎస్) విద్యార్థినుల వసతి గృహంలో సోమవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది.కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న (ఎంబీబీఎస్)విద్యార్థినుల వసతి గృహంలో ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది.ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గదిలో ఉన్న విద్యార్థుల సర్టిఫికెట్స్,ఆధార్ కార్డు,పాన్ కార్డు,స్టడీ బుక్స్,దుస్తులు, పర్సనల్ వస్తువులు ప్రమాదంలో కాలి బూడిద అయింది.అకస్మాత్తుగా జరిగిన ఈ సంఘటనతో ఆ వసతి గృహంలో నివసించే విద్యార్థినులు భయాందోళనకు గురయ్యారు.ఈ ప్రమాదంలో పలు వస్తువులు కాలిపోయి బూడిద అయ్యాయి.ఈ సంఘటన నేపథ్యంలో ఆ వసతి గృహం విద్యార్థులు పిడిఎస్యు ఆధ్వర్యంలో కలెక్టరేట్ కు చేరుకుని తాము ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులకు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ వసతి గృహంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని (పిడిఎస్యు)మాజీ జిల్లా అధ్యక్షుడు ఎస్. సాయికుమార్,జిల్లా కార్యదర్శి మహేష్ అన్నారు. ఈ హాస్టల్లో 24 మంది విద్యార్థులకు ఒకే గ్రీజర్ ఉండడంతో విద్యార్థులకు సరిపోవడం లేదన్నారు. ఈ విషయంపై విద్యార్థులు ప్రిన్సిపాల్,కలెక్టర్ కు విన్నవించిన గ్రీజర్స్ ఏర్పాటు చేయకపోవడం సిగ్గు చేటు అని విమర్శించారు.దాదాపు రెండున్నర ఏళ్ళుగా విద్యార్థులకు గ్రీజర్స్ ఏర్పాటు చేయాలనే ఆలోచన రాని అధికారులు,ఈరోజు ప్రమాదం జరిగిందని తెలుసుకొని స్థానిక ఆర్డిఓ ఆ ప్రమాదం విద్యార్థుల వల్లనే జరిగిందని విద్యార్థుల మీద నెట్టేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు.మెడికల్ విద్యార్థులు తెలంగాణ విద్యార్థులు ఒకటే కాదు ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఈ జిల్లాలో మెడికల్ విద్యను అభ్యసిస్తున్నారు.అట్లాంటి మెడిసిన్ విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా అసౌకర్యాలు కలిగినటువంటి ప్రైవేట్ బిల్డింగ్ లో ఫైర్ సేఫ్టీ లేదని,మెన్ గెట్ లేదని, వాచ్మెన్ లేరని,విద్యార్థులకు సరిపడా వాష్రూమ్స్ లేవు, గ్రీజర్స్ లేవు.3,4 రోజులకు ఒకసారి వాటర్ వచ్చే పరిస్థితి ఉందని,ఈ విధంగా అనేక సమస్యల సుడిగుండంలో మెడికల్ విద్యా వ్యవస్థను ఉంచి విద్యార్థుల వల్లనే ప్రమాదం జరిగిందని ఆర్డీవో పేర్కొనడం శోచనీయకరమని తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఇదంతా విద్యార్థుల మీద నెట్టేసి తప్పించుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. జిల్లా కలెక్టర్ కు తమ సమస్యలు చెప్పుకోవడానికి మెడికల్ విద్యార్థులు 200 మంది విద్యార్థులు కలెక్టరేట్ కు వెళ్తే కనీసం10 నిమిషాలు టైం కేటాయించి విద్యార్థులతో మాట్లాడకుండా 2 నిమిషాలు విని విననట్టు వెళ్లిపోవడం కూడా సరైనది కాదన్నారు. ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మెడికల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అలాగే హాస్టల్ నుంచి మెడికల్ కళాశాల వరకు విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో (పిడిఎస్యు)జిల్లా సహాయ కార్యదర్శి రాజు,జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్,మెడిసిన్ విద్యార్థులు శ్రీధర్,ఆఫ్జాన్, మని చరణ్,విష్ణు,నవీన్, నిగరీష్,మెడికల్ కళాశాల హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

శివతత్వంలోనే జీవిత పరమార్థం దాగి ఉంది . మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న





ఎల్బీనగర్, నవంబర్ 16 (డీకే చాటింపు) శివతత్వంలోనే ప్రతి జీవి జీవిత పరమార్థం దాగి ఉందని కార్తీక మాసంలో ఆ శివుడు ప్రత్యక్షంగా ప్రజల మధ్యలో ఉంటాడని బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న అన్నారు. సోమవారం సాహెబ్ నగర్ లోని శ్రీ ఉమా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అనంతరం శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలోని శివస్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్తీక మాసం మన సాంప్రదాయంలో ఎంతో పవిత్రమైనది అన్నారు. ఈ మాసంలో శివుడికి మొక్కితే జీవితంలో అనుకున్న కార్యాలు నెరవేరుతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తద్వారా మానసిక ప్రశాంతత పొందుతారని ఆమె పేర్కొన్నారు. మాల ధారణ స్వాములకు మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో 41 రోజులపాటు అన్నదానం చేయడం వసతి కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున భక్త సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్, రాంపల్లి తిరుమలేష్, రావుల ప్రవీణ్ నాయుడు, సంజయ్, పగడాల శ్రీనివాస్, వల్లపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినుల భద్రతపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు..!

-అగ్నిప్రమాద ఘటనపై బీజేపీ జిల్లా అధ్యక్షులు... -హాస్టల్ను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడిన బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్....



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య విద్యార్థినుల వసతి గృహంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం ఆయన హాస్టల్ను సందర్శించి అగ్నిప్రమాదం జరిగిన గదిని, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి ప్రమాద వివరాలతో పాటు వసతి గృహంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సత్య యాదవ్ మాట్లాడుతూ 24 మంది విద్యార్థినులు నివసిస్తున్న హాస్టల్లో కనీస భద్రతా ఏర్పాట్లు లేకపోవడం ఆందోళనకరమన్నారు.ఈ అగ్నిప్రమాదంలో విద్యార్థినులకు సంబంధించిన పుస్తకాలు, విద్యార్హత సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులు,నగదు, ఇతర వ్యక్తిగత వస్తువులు దగ్ధం కావడం బాధాకరమన్నారు. విద్యార్థినుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఉన్నప్పటికీ అధికారులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టకపోవడంపై విచారం వ్యక్తం చేశారు.హాస్టల్లో అగ్నిమాపక పరికరాలు, సరైన భద్రతా ఏర్పాట్లు, వెంటిలేషన్,తాగునీటి సరఫరా వంటి కనీన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.విద్యార్థినులు పలుమార్లు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాకపోవడం ఏమిటని నిలదీశారు.అద్దె భవనంలో కొనసాగుతున్న వసతి గృహానికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు విద్యార్థినుల భద్రతకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టరేట్కు కూత వేటు దూరంలోనే విద్యార్థినుల వసతి గృహం ఉన్నప్పటికీ ఇలాంటి పరిస్థితులు నెలకొనడం అధికారుల పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,అగ్ని ప్రమాదంలో నష్టపోయిన విద్యార్థినులకు తగిన సహాయం అందించాలని, హాస్టల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సత్య యాదవ్ కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,బీసీ మోర్చా మాజీ వైస్ ప్రెసిడెంట్ ప్రభజన్,చిన్న రఘు,విజయ్ నవులే తదితరులు పాల్గొన్నారు.

ఛేయూత ఫించన్ల కోసం దరఖాస్తులు



వరంగల్, : తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్లకు సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం చేయూత పథకం కింద పింఛన్ పొందుతున్న భర్త మరణిస్తే వెంటనే భార్యకు పింఛన్ మంజూరు చేసే విధానం అమల్లో ఉంది. తాజాగా ఈ విధానాన్ని మరింతగా విస్తరించింది. ఇకపై దివ్యాంగులు, డయాల సిస్, హెచ్ఐవీ, ఫైలేరియా, గీత, చేనేత కార్మికుల పింఛనుదారు లకూ కూడా ఈ విధానాన్ని వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.చేనేత, గీత కార్మికులు.. దివ్యాంగులు, ఇతర కేటగిరీల్లో పింఛను అందుకునే జీవిత భాగస్వామి చనిపోతే మహిళలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని గమనించిన ప్రభుత్వం.. వారికి అండగా నిలిచేందుకు తక్షణ పింఛను సాయం అందించాలని ప్రతిపాదనలు వచ్చాయి. ఈ ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం రావడంతో ఉత్తర్వులు జారీ చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.. దీంతో అధికారులు వెంటనే ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ చేయూత పథకం కింద పింఛన్లకు సంబ ంధించి కొన్ని మార్గదర్శకాలు కూడా ఉన్నాయి.దివ్యాంగ, గీత, చేనేత కార్మికులు సహా ఆయా కేటగిరీల కింద పింఛన్ పొందుతూ మరణించిన లబ్ధిదారుడి భార్య వయస్సు 57 ఏళ్ల కంటే తక్కువగా ఉంటే వితంతు పింఛను ఇస్తారు. ఒకవేళ 57 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసు ఉంటే వృద్ధాప్య పింఛను మంజూరు చేస్తారు. ఈ పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు 15 రోజుల్లోగా భార్య ఆధార్ కార్డు, బ్యాంకు పాస్బుక్ మొదటి పేజీ, మరణించిన పింఛనుదారుడి ఆధార్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది

బెంగళూరు ప్యాలెస్ రగడ - రాజకీయంగా డ్యామేజ్..!?



కడప: తెలుగు రాష్ట్రాల రాజకీయంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వైఎస్సార్ కుటుంబంలో ఆస్తుల తగాదాలు ఇప్పుడు చౌరస్తాకు వచ్చాయి. వైఎస్ కుటుంబంలో ఇప్పటికే సరస్వతి పవర్ షేర్లతో పాటు పలు ఆస్తుల వ్యవహారాలు ఎన్సిఎల్టి కోర్టు మెట్లు ఎక్కగా, తాజాగా బెంగళూరులోని యలహంక ప్యాలెస్ వివాదం సరికొత్త రాజకీయ దుమారాన్ని రేపుతోంది. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మధ్య సాగుతున్న ఈ శత్రుత్వంలో.. వైఎస్సార్ కూతురు షర్మిల తన కుమార్తె అంజలి వివాహ వేదికను యలహంక ప్యాలెస్లో నిర్వహించాలని భావించడం, దానికి జగన్ భద్రతా కారణాలు చెబుతూ అనుమతించకపోవడం రాజకీయ వర్గాల్లో విస్తుపోయేలా చేస్తోంది.ఈ బెంగళూరు ప్యాలెస్ కేవలం ఒక విలాసవంతమైన భవనం మాత్రమే కాదు, వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలోనే కుటుంబం కోసం నిర్మించిన ఆస్తి. గతం నుండి షర్మిల ఇక్కడ సుదీర్ఘకాలం నివాసముండటంతో పాటు, కుటుంబ అవసరాలకు ఇది నిలయంగా మారింది. అందుకే తన కూతురు వివాహ శుభలేఖలలో కూడా షర్మిల వివాహ వేదికగా యలహంక ప్యాలెస్ను ముద్రించి ఆహ్వానాలు కూడా పంచారు. అయితే, నా ఇంట్లోకి వివాహ కేటరింగ్, ఈవెంట్ మేనేజర్లు, ఫోటోగ్రాఫర్లు రావడం వల్ల నా భద్రతకు, ప్రైవసీకి తీవ్ర ముప్పు ఏర్పడుతుంది అంటూ జగన్ లేఖ రాయడం, హైదరాబాద్ లోటస్ పాండ్ను వాడుకోవాలని సూచించడంపై షర్మిల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ తండ్రి వైఎస్సార్ కట్టించిన ఆస్తిలో తనకూ సమాన హక్కు ఉందని ఆమె వర్గం సెంటిమెంట్ అస్త్రాన్ని బలంగా ప్రయోగిస్తోంది.ఈ వివాదంలో సామాజికంగా, రాజకీయంగా లభిస్తున్న ప్రజాభిప్రాయాన్ని గమనిస్తే, సానుభూతి పవనాలు పూర్తిగా షర్మిల వైపే వీస్తున్నాయి. ఎంత రాజకీయం ఉన్నా, కన్న చెల్లెలి కూతురు పెళ్లికి.. అదీ సొంత మేనకోడలి కళ్యాణానికి ప్యాలెస్ను తిరస్కరించడం ఏ రకమైన సంస్కృతి అని నెటిజన్లు, ప్రజలు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఏపీలోని ప్రత్యర్థి పార్టీలు ఎన్డీయే, టీడీపీ నేతలు కూడా జగన్ వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. సొంత చెల్లెలికి, మేనకోడలికి న్యాయం చేయలేని నాయకుడు ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు? అంటూ చంద్రబాబు, నారా లోకేష్ విమర్శలు గుప్పిస్తుండటం వైఎస్సార్సీపీని తీవ్ర ఇరకాటంలో పడేసింది.ఇక పొలిటికల్ ఇమేజ్ పరంగా చూస్తే జగన్ మోహన్ రెడ్డికి ఈ ఘటన వల్ల జరిగే నష్టం అంతా ఇంతా కాదు. 2024 ఎన్నికల ఘోర పరాజయం తర్వాత వైఎస్సార్సీపీ మళ్లీ పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో, ఇటువంటి పర్సనల్ ఇష్యూస్ జగన్ ప్రజాదరణను మరింత దిగజారుస్తున్నాయి. ముఖ్యంగా కుటుంబ సభ్యులు, వైఎస్ విజయమ్మ కూడా షర్మిల పక్షాన నిలబడటంతో.. జగన్ వద్ద పనిచేస్తున్న రాజకీయ సలహాదారులు, కోటరీ ఆయనకు సరైన సలహాలు ఇవ్వడంలో ఘోరంగా విఫలమవుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సాంకేతిక, చట్టపరమైన, ప్రైవసీ సాకులు చెప్పి మేనకోడలి పెళ్లిని నిరోధించడం కంటే, పెద్ద మనసుతో వేడుకకు అనుమతిస్తే రాజకీయంగా పాయింట్లు స్కోర్ చేసే అవకాశం ఉండేదన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.జగన్ వైఖరి వెనుక ఉన్న పట్టుదల లేదా మంకుపట్టుదల ఆయనను రోజురోజుకూ జనాల్లో ప్రతికూల నాయకుడిగా నిలబెడుతోంది. నేను చెప్పిందే వేదం, నా మాటే శాసనం అనే దోరణి రాజకీయంలోనైనా, కుటుంబంలోనైనా దెబ్బతీస్తుందనేది ఈ ఉదంతం నిరూపిస్తోంది. ఒకవేళ భద్రతే కారణమైతే పగడ్బందీ సెక్యూరిటీ అరెంజ్మెంట్స్ చేసుకుని పెళ్లి జరిపించే అవకాశాలు ఉన్నప్పటికీ.. అంతగా భీష్మించుకుని కూర్చోవడం వల్ల వైఎస్సార్ అభిమానుల్లో సైతం జగన్ పట్ల తీవ్ర నైతిక అసంతృప్తి వ్యక్తమవుతోంది.ప్యాలెస్ వివాదం కేవలం ఒక ఇల్లు లేదా కళ్యాణ వేదికకు పరిమితమైన సమస్య కాదు. వైఎస్ కుటుంబంలో ఏర్పడిన ఆస్తులు, రాజకీయ వారసత్వ పోరు క్లైమాక్స్కు చేరిందనడానికి ఇది స్పష్టమైన సంకేతం.

కురుమూర్తి స్వామి ఉద్దాల ఉత్సవాలు

-ఉద్దాల చాటకు ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే... -భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు... -నెల రోజులపాటు జరగనున్న కురుమూర్తి స్వామి జాతర ఉత్సవాలు... -సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలిరాక...





నారాయణపేట,(డీకే చాటింపు): భక్తి భావంతో ఆధ్యాత్మిక వైభవంగా శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. సోమవారం కురుమూర్తి కొండలకు ఉద్దాల చాటను తీసుకొచ్చి భక్తులకు దర్శనమిచ్చారు.కురుమూర్తి స్వామి ఉద్దాల ఉత్సవాలకు వేలాది మంది భక్తులు



జాతరకు తరలివచ్చారు. అంతకుముందు శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చిన్న చింతకుంట మండలం పల్లమర్రి గ్రామంలో నిర్వహించిన స్వామి వారి ఉద్దాల చాట ప్రత్యేక పూజా కార్యక్రమాలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,దేవరకద్ర నియోజకవర్గం సుఖసంతోషాలు,సుభిక్షంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వారితో పాటు శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ చైర్మన్ బత్తుల బాలరాజు, దేవరకద్ర నియోజక వర్గ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నియోజక వర్గ మున్సిపల్ చైర్మన్లు వైస్ చైర్మన్లు,ప్రజా ప్రతినిధులు, సర్పంచులు,కార్యకర్తలు, భక్తులు,అభిమానులు, పాల్గొన్నారు.చిన్న చింతకుంట మండలం చిన్న వడ్డేమాన్ గ్రామంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి ఉద్దాల మహోత్సవ కార్యక్రమానికి హాజరై,స్వామి వారి పాదుకలను దేవరకద్ర ఎమ్మెల్యే దర్శించుకున్నారు. శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఉద్దాల మహోత్సవంలో భాగంగా పల్లమర్రి గ్రామంలో "చాట" ను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు.చిన్న చింతకుంట మండలం చిన్న వడేమాన్ గ్రామంలో నిర్వహించిన స్వామి వారి ఉద్దాల పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ జాతర దాదాపు నెలరోజుల పాటు కొనసాగుతుంది.



బీజేపీ నేతలకు సునీల్ బన్సాల్ క్లాస్!



హైదరాబాద్, : తెలంగాణా బీజేపీ నేతలకు ఆ రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సాల్ క్లాస్ తీసుకున్నారు అని అంటున్నారు. ఆయన ఈ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారి హైదరాబాద్ వచ్చారు. వచ్చిన వెంటనే ఆయన తెలంగాణకు చెందిన బీజేపీ ముఖ్య నేతలు ఇతర నాయకులతో నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో పార్టీ పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాగైతే కష్టం అని కూడా చెప్పేశారు. తాను ఇక మీదట పూర్తిగా తెలంగాణాలోనే ఉంటాను అని కూడా స్పష్టం చేశారు. తెలంగాణాలో బీజేపీ నేతల తీరు మారాల్సిందే అని ఆదేశించారు. నాయకులు అంతా హైదరాబాద్ లో ఉంటే పార్టీ ఎలా పటిష్టం అవుతుంది అని సునీల్ బన్సాల్ ప్రశ్నించారు. నిరంతరం ప్రజలతో వారు ఉండాలని పార్టీని బలోపేతం చేయాలని ఆయన గట్టిగానే కోరారు. అంతే కాకుండా రాష్ట్ర స్థాయి నాయకులు కేవలం రాజధాని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలలో పర్యటించాలని, అలాగే గ్రౌండ్ లెవెల్ దాకా వెళ్ళి పార్టీ శ్రేణులతో మమేకం కావాలని ఆయన కోరారు. ప్రజలతో ఉంటేనే పార్టీ బలోపేతం అవుతుందని ఆయన స్పష్టంగా ఒక సందేశం వినిపించారు. బీజేపీ నేతలు వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలీ అంటే తాము పార్టీ పదవులు వదిలి తన సొంత నియోజకవర్గాలకు వెళ్ళాలని కూడా ఆయన సూచించారు. అలా నిర్ణయించుకున్న వారు ఒకటే రూల్ అని కూడా చెప్పేశారు. వారు ప్రస్తుతం తాము నిర్వహిస్తున్న పార్టీ బాధ్యతలకు పదవులకు ముందుగా రాజీనామా చేయాలని సునీల్ బన్సాల్ ఆదేశించడం విశేషం. పార్టీ పదవా లేక ఎన్నికల్లో పోటీనా ఏదో ఒకటి నిర్ణయించుకోవాలని ఆయన సూచించారు. పార్టీలో పనిచేసే వారికే పదవులు అని ఆయన కచ్చితంగా చెప్పారు. అలా ఎవరైనా పని చేయకపోతే పదవుల నుంచి తప్పుకోండి అని కూడా సూచించారు. పార్టీ నియమించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించని వారు క్షేత్రస్థాయిలో పని చేయలేని వారు వెంటనే తమ పదవుల నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలని లేదంటే తామే బాధ్యతల నుంచి తప్పిస్తామని సునీల్ బన్సాల్ హెచ్చరించడం గమనార్హం. ఆఫీసులలో కూర్చుంటామంటే కుదరదని గ్రౌండ్ లెవెల్ లో పార్టీ కోసం పనిచేసే నాయకులే కావాలని ఆయన తేల్చేశారు. ఎవరైతే క్షేత్రస్థాయిలో కష్టపడతారో వారికి అవకాశం కల్పించడమే తమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఇక తెలంగాణాలో రానున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేసే వ్యూహంలో భాగంగానే సునీల్ బన్సాల్ ఈ కీలక సమావేశం నిర్వహించారు. ఇక మీదట తెలంగాణా విషయంలో పూర్తి ఫోకస్ ని కేంద్ర బీజేపీ నాయకత్వం పెడుతుందని అంటున్నారు. కేంద్ర నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ హోంమంత్రి అమిత్ షా కూడా వరస పర్యటనలు తెలంగాణాలో చేస్తారు అని అంటున్నారు. డిసెంబర్ నెలలో మోడీతో వరంగల్ లో భారీ బహిరంగ సభకు కూడా ప్లాన్ చేస్తున్నారు. దక్షిణాదికి గేట్ వేగా తెలంగాణాను భావిస్తున్న బీజేపీ నేతలు 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే పక్కా ప్లాన్ తో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే తెలంగాణా బీజేపీని యాక్టివ్ మోడ్ లో ఉంచాలని చూస్తున్నారు అని అంటున్నారు.

2027 వేసవిలో నీటి అవసరాలు మరింత పెరిగే అవకాశం..!



హైదరాబాద్ : హైదరాబాద్‌లో సాధారణంగా వేసవి కాలంలో కనిపించే నీటి ట్యాంకర్ల డిమాండ్ ఈసారి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. వర్షాకాలం ముగిసిన వెంటనే నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి రావడం నగర నీటి నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే 2027 వేసవిలో నీటి అవసరాలు మరింత పెరిగే అవకాశం ఉంది. నివేదికలో పేర్కొన్న గణాంకాల ప్రకారం, గత ఏడాది పోలిక కాలంలో 18,806గా ఉన్న ట్యాంకర్ బుకింగ్స్ ఈ ఏడాది అక్టోబర్‌లో 62,565కు చేరాయి. సాధారణంగా రోజుకు 800 నుంచి1,500 వరకు ఉండే బుకింగ్స్ ప్రస్తుతం 5,000 నుంచి 8,000 వరకు నమోదవుతున్నట్లు సమాచారం. బోడుప్పల్, ఎల్‌బీ నగర్, మణికొండ వంటి ప్రాంతాల్లో ఈ పెరుగుదల ప్రత్యేకంగా పరిశీలించాల్సిన అంశం. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో రోజుకు సుమారు 585 మిలియన్ గ్యాలన్ల నీరు సరఫరా అవుతుండగా, నగర అవసరాలు 735 ఓఉఆగా అంచనా వేసినట్లు నివేదిక పేర్కొంది. ఈ లెక్కల ప్రకారం రోజుకు 150 ఓఉఆ అంతరం ఉంది. అయితే, ఈ గణాంకాల తేదీ, పరిధి, అధికారిక ఆధారాలను ప్రచురణకు ముందు ధ్రువీకరించాలి. వర్షపాతం తక్కువగా ఉండటం, భూగర్భజలాలు తగ్గడం, కొత్త నివాస ప్రాంతాలు పెరగడం నీటి అవసరాలపై ప్రభావం చూపవచ్చు. బోర్‌వెల్స్‌లో నీరు తగ్గితే అపార్ట్‌మెంట్లు, ఇళ్లకు ట్యాంకర్ల అవసరం పెరుగుతుంది. అయితే, బుకింగ్స్ పెరగడానికి ఈ కారణాలన్నీ ఎంతవరకు దోహదపడ్డాయో స్పష్టమైన సమాచారం అవసరం.

సింగూర్, మంజీరా, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల నిల్వలు, కృష్ణా, గోదావరి వనరుల నుంచి అందే నీటి పరిమాణం వచ్చే వేసవి పరిస్థితిని నిర్ణయించడంలో కీలకంగా ఉంటాయి. ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా నగరంలో తీవ్రమైన నీటి సంక్షోభం తప్పదనిచెప్పలేం. రాబోయే వర్షాలు, జలాశయాల నిల్వలు, నీటి వినియోగం కూడా పరిస్థితిని ప్రభావితం చేస్తాయి. ఇప్పటి నుంచే చర్యలు అవసరం వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భజలాలను పెంచడం, పైపుల లీకేజీలను అరికట్టడం వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. శుద్ధి చేసిన మురుగునీటిని పరిశ్రమలు, నిర్మాణ రంగంలో ఉపయోగించడం ద్వారా తాగునీటిపై ఒత్తిడిని తగ్గించవచ్చు. అక్టోబర్‌లోనే పెరుగుతున్న ట్యాంకర్ డిమాండ్‌ను సాధారణ పరిణామంగా తీసుకోకూడదు. వచ్చే వేసవిలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి. హైదరాబాద్ నీటి అవసరాలకు దీర్ఘకాలిక పరిష్కారాలు కనుగొనడమే ఇప్పుడు కీలకం

కేటీఆర్ లో మార్పుకు కారణం ఏమిటీ..?

హైదరాబాద్: గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇటీవల కాలంలో పదేపదే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొగుడుతున్నారు. తాజాగా తెలంగాణ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ చంద్రబాబు నాయకత్వాన్ని మరోసారి ఆకాశానికి ఎత్తేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉందని.. ఏపీ రాష్ట్రంలో కూడా ఇలానే ఉన్నప్పటికీ.. చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా పరిపాలిస్తున్న నేపథ్యంలో.. ఏపీలో కరువు అనేది కనిపించడం లేదని.. ప్రతికూల పరిస్థితులనూ తనకు అనుకూలంగా మార్చుకున్నారని.. అది చంద్రబాబు నాయకత్వానికి నిదర్శనం అని కేటీఆర్ అంటున్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా కరువు ఉందని.. కానీ తెలంగాణలో దాని తీవ్రత అధికంగా కనిపిస్తోందని.. దీనంతటికీ ప్రధాన కారణం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యమని కేటీఆర్ ఆరోపిస్తున్నారు.నీటిని సమర్థవంతంగా వాడుకోవడంలో చంద్రబాబు చాకచక్యాన్ని ప్రదర్శిస్తున్నారని.. రేవంత్ రెడ్డి నిర్లక్ష్యాన్ని చూపిస్తున్నారని.. ఏపీ రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ.. నీటి నిల్వ.. నిర్వహణ విషయంలో చంద్రబాబు సమర్థత ప్రదర్శిస్తున్నారని.. రైతులను.. ప్రజలను ఆదుకుంటున్నారని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ.. రేవంత్ రెడ్డి మూర్ఖత్వం వల్ల.. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల.. ప్రణాళికలు లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం అవసరం లేదని.. కమిషన్ ఇస్తే సరిపోతుందని కేటీఆర్ వివరించారు. ప్రభుత్వ పనితీరు మీద రాజగోపాల్ రెడ్డి చేసిన కామెంట్లు బలమైన నిదర్శనమని కేటీఆర్ అన్నారు.కొండ సురేఖ తనకు క్షమాపణ చెప్పిన తీరుని కూడా కేటీఆర్ ప్రస్తావించారు. నిజం నిలకడగా ఉంటుందని.. మొన్న ఒక పత్రిక.. ఇప్పుడు కొండా సురేఖ క్షమాపణలు చెప్పారని వివరించారు. ఆమె ఇచ్చిన వివరణ చూడలేదని.. లేఖను పరిశీలించిన తర్వాత.. తమ న్యాయ బృందంతో



చర్చించి.. తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు. రాజకీయంగా కక్ష సాధింపు చేసేందుకు.. తమపై అసత్యాలు ప్రచార చేసిన ప్రతి ఒక్కరు.. పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని కేటీఆర్ అన్నారు.కేటీఆర్ మీద ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో కేసు నమోదు చేసింది. దీనిపై కూడా కేటీఆర్ స్పందించారు. త్వరలోనే రేవంత్ బోనులో నిలబడక తప్పదని హెచ్చరించారు.

పరిపాలన చేయడం చేతగాక ప్రతిపక్షాల మీద విమర్శలు చేస్తూ.. రేవంత్ కాలం గడుపుతున్నారని.. కరువులోన రైతులను ఆదుకోవడంలో రేవంత్ విఫలమయ్యారని.. ఇతర రాష్ట్రాల నుంచి నేర్చుకోవాల్సిన విధానాలను ఒంట పట్టించుకోవాలని సూచించారు. గతంలో చంద్రబాబును కేటీఆర్ విమర్శించారు. కెసిఆర్ కూడా విమర్శించారు. ఇప్పుడు వాస్తవం తెలుసుకొని చంద్రబాబు పరిపాలనను కొనియాడుతున్నారు. కేటీఆర్ విషయంలో సురేఖ కైతే ఏ విధంగా జ్ఞానోదయం కలిగిందో.. చంద్రబాబు విషయంలో కూడా కేటీఆర్ కు అదే విధంగా జ్ఞానోదయం కలిగిందని టిడిపి నేతలు అంటున్నారు.


తొమ్మిది నియోజకవర్గాలకు తాగునీటి ముప్పు!



హైదరాబాద్ : ఎల్‌నినో వర్షాభావంతో మంజీర, సింగూరు జలాశయాలు అడుగంటి, హైదరాబాద్‌లోని 9 నియోజకవర్గాల్లో నీటి ఎద్దడితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.ఎల్‌నినో ప్రతికూల వర్షాభావ పరిస్థితులు హైదరాబాద్ మహానగర ప్రజలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. నగరంలోని ప్రధాన తాగునీటి ఆధారాలైన మంజీర, సింగూరు జలాశయాల్లో నీటి నిల్వలు అడుగంటిపోతుండటమే దీనికి కారణం. హైదరాబాద్ సిటీ పరిధిలో మొత్తం 22 నియోజకవర్గాలు ఉండగా.. అందులో మంజీరా పైపులైన్లు ఉన్న 9 నియోజకవర్గాల్లో నీటి సమస్య తీవ్రమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నీటి ముప్పును తిప్పికొట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.హైదరాబాద్ సిటీకి ఉ స్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలతో పాటు మంజీరా, సింగూరు, కృష్ణా, గోదావరి జలాల నుంచి తాగునీరు సరఫరా అవుతోంది. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల దృష్ట్యా, జంట జలాశయాల్లో ఉన్న నీటిని రాబోయే 360 రోజులకు సరిపోయేలా జలమండలి ప్లాన్ చేసింది. సాధారణంగా సరఫరా చేయాల్సిన 40 ఎంజీడీలకు (మిలియన్ గ్యాలన్స్ పర్ డే) బదులుగా.. ముందస్తు చర్యల్లో భాగంగా ప్రస్తుతం 27 ఎంజీడీలను మాత్రమే అందిస్తున్నారు.సింగూరు జలాశయ గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 29.91 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 3.029 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయి. మంజీరాలో 1.50 టీఎంసీలకుగాను కేవలం 0.19 టీఎంసీల నీరు ఉంది. ఈ రెండు జలాశయాల్లో కలిపి కేవలం 10 శాతం నీరు మాత్రమే ఉంది. నీటి ఆవిరి, పైపులైన్ల లీకేజీలు పోను ఈ నిల్వలు గరిష్ఠంగా మరొక 60 రోజులకు మాత్రమే సరిపోతాయని అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. అందుకే ప్రస్తుతం రెండు రోజులకు ఒకసారి, అది కూడా కేవలం 45 నిమిషాల వ్యవధిలోనే నీటిని సరఫరా చేస్తున్నారు.మ ంజీరా ఆధారిత ప్రాంతాలైన కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, సనత్‌నగర్, రాజేంద్రనగర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటిపో యాయి. శేరిలింగంపల్లి ఐటీ కారిడార్ తో పాటు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కేపీహెచ్‌బీ, అమీర్‌పేట్, బంజారాహిల్స్, సోమాజిగూడ, నార్సింగి, నిజాంపేట్ వంటి ప్రాంతాల్లో నీటి ట్యాంకర్లకు విపరీతంగా డిమాండ్ పెరిగింది.

ఉద్యోగ సంఘాల మధ్య ఆధిపత్య పోరు

గుంటూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాడాల్సిన సంఘాల్లో అంతర్గత ఆధిపత్య పోరు తారస్థాయికి చేరింది. ఉద్యోగ వర్గాల్లో బలమైన పట్టు కోసం ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపర్తి విద్యాసాగర్ మధ్య తీవ్రమైన పోటీ వాతావరణం నెలకొంది. పెండింగ్ డీఏలు , పేరివిజన్ కమిషన్ నియామకం, పాత పెన్షన్ స్కీమ్,పెండింగ్ బిల్లుల విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై పోటాపోటీగా ప్రకటనలు గుప్పిస్తూ ఇరు నేతలు మీడియా వేదికగా బలప్రదర్శనకు దిగుతున్నారు. ఉద్యోగుల పక్షాన తామే అసలైన గొంతుకగా నిలుస్తున్నామనే ముద్ర వేయించుకునేందుకు సాగుతున్న ఈ ప్రయత్నం సంఘాల మధ్య ఐక్యతను దెబ్బతీస్తోంది.క్షేత్రస్థాయిలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కంటే సంఘాల రాజకీయ మైలేజీకే నేతలు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ముందు విడివిడిగా వినతిపత్రాలు సమర్పించడం, విడివిడిగానే ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడం ద్వారా ఉద్యోగులను రెండు వర్గాలుగా విభజిస్తున్నారనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. 12వ పీఆర్సీ కమిషన్ చైర్మన్ నియామకం, డీఏ బకాయిలపై ఎవరు ముందుగా ప్రభుత్వాన్ని ఒప్పించారనే క్రెడిట్ కొట్టేయడమే లక్ష్యంగా ఇరు వర్గాలు పావులు కదుపుతున్నాయి. ప్రభుత్వ పెద్దలతో ఎవరు సన్నిహితంగా ఉంటూ ఉద్యోగుల పనులు చేయిస్తారనే పోటీ కూడా వీరి ఆధిపత్య సమరానికి మరింత ఆజ్యం పోస్తోంది.ఈ నాయకుల వ్యక్తిగత ప్రతిష్ట, అంతర్గత రాజకీయాల కారణంగా అసలు ఉద్యోగుల ప్రయోజనాలు గాల్లో దీపంలా మారుతున్నాయి. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆయా సమయాల్లో ప్రభుత్వానికి అనుకూలంగానో లేదా ఉద్యమాలను




నీరుగార్చేలానో వ్యవహరించారనే ఆరోపణలు ఇప్పటికే ఇరు నేతలపై ఉన్నాయి. గతంలో ఉమ్మడి పోరాటాలతో ప్రభుత్వాలను కదిలించిన చరిత్ర కలిగిన ఉద్యోగ సంఘాలు, నేడు కేవలం నాయకుల ఉనికి, భవిష్యత్ రాజకీయ ఆకాంక్షల కోసం వేర్వేరు కుంపట్లు పెట్టుకోవడం సాధారణ ఉద్యోగుల్లో తీవ్ర నిరాశను నింపుతోంది.ఒకే డిమాండ్ కోసం విడివిడిగా ఉద్యమాలు చేయడం వల్ల ప్రభుత్వానికి సాకులు చెప్పుకునే అవకాశం దక్కుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. నాయకులు తమ వ్యక్తిగత రాజకీయాలను, ఆధిపత్య పోరును పక్కన పెట్టి ఐక్య కార్యాచరణతో ముందుకు రాకపోతే ఉద్యోగుల హక్కులు సాధించుకోవడం మరింత క్లిష్టంగా మారుతుందని ఉద్యోగ వర్గాలు అభిప్రాయపడు తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం వైసీపీ హయాంలో ఉద్యోగ సంఘాలుచేసిన విన్యాసాలను చూసిన తర్వాత అసలు వారి డిమాండ్లను పట్టించుకోవడం లేదు. తాము చేయాలనుకున్నదే చేస్తోంది.

కొండా సురేఖ సారీల వెనుక కథేంటీ?

హైదరాబాద్: తెలంగాణ మంత్రిగా కొండా సురేఖకు గతంలో దక్కిన గౌరవం.. పరపతి.. రేవంత్ వద్ద బీసీ మహిళా మంత్రిగా కీర్తి అన్నీ ఇన్నీ కావు. అయితే ఒక్క తప్పు.. అదీ ఆమె చేసింది కాదు.. అయినా ఆమె పదవికి ముప్పుతెచ్చింది. కూతురు తప్పును సరిదిద్దక.. వెనకేసుకు రావడం మంత్రి సురేఖ పదవికి ఎసరు తెచ్చింది.. తెలంగాణలో ఆమె మాట్లాడితే ప్రత్యర్థులందరూ వణకాల్సిందే. అంతలా వాగ్ధాటి ఆమె సొంతం. అయితే ముందునుంచి ఆ మాటల మంత్రమే ఆమెను తెలంగాణలో ఒక ఫైర్ నేతగా మార్చింది. రాజకీయ నేతగా నిలబెట్టింది. నాడు వైఎస్ఆర్ కు అండగా కాంగ్రెస్ లో వెలిగిన ఆమె.. అనంతరం ఆమె కుమారుడు జగన్ కు అండగా నిలిచి తెలంగాణలో తీవ్ర వ్యతిరేకత తెచ్చుకున్నారు. అన్న మాట కోసం జగన్ వెంట నడిచి రాళ్లు వేయించుకున్నా వెనక్కి తగ్గలేదు. ఇక రాష్ట్రం విడిపోయాక బీఆర్ఎస్ లో ఫైర్ బ్రాండ్ గా మారి.. అదే దుందుడుకు తనంతో బయటకెళ్లిపోయారు. కాంగ్రెస్ లో చేరి మంత్రి పదవి సంపాదించి ఇక్కడ కూడా అదే స్వభావంతో కష్టాలు కొని తెచ్చుకున్నారు.

ఈసారి ఆమె పదవికి చేటు తెచ్చింది మాత్రం ఆమె కూతురు వల్ల.. సీఎం రేవంత్ పై ఆమె కూతురు చేసిన తీవ్ర వ్యాఖ్యలు.. అధిష్టానం ఆగ్రహానికి గురై చివరకు సురేఖ మంత్రి పదవి పోయేలా చేశాయి. అధికారంలో మంత్రిగా ఉన్నప్పుడు సురేఖ గతంలో హీరో నాగార్జునపై, అక్కినేని కుటుంబంపై 'సమంత-నాగచైతన్య' విడాకుల విషయంలో చేసిన కామెంట్స్ దుమారం రేపాయి. అది కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టాయి. చివరకు నాగార్జునకు, అక్కినేని కుటుంబానికి సారీ చెప్పినా.. ఆమె మాటల వేడి తగ్గలేదు. కోర్టు కేసుల వరకూ వెళ్లాయి..

ఎమ్మెల్సీ బరిలో జనసేన కోసం బీజేపీ వెనక్కి!



హైదరాబాద్, : తెలంగాణ గడ్డపై ఏ పార్టీతోనూ పొత్తులు పెట్టుకునే ప్రసక్తే లేదు.. స్వశక్తితోనే అధికారంలోకి వస్తాం అంటూ మైకుల ముందు గంభీర ప్రకటనలు గుప్పించే రాష్ట్ర బీజేపీ నాయకత్వానికి అధిష్ఠానం స్థాయిలో అనూహ్యమైన పొలిటికల్ చెక్ పడుతోంది. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోరులో రెండు స్థానాలను కైవసం చేసుకోవాలని చూస్తున్న కమలదళానికి, ఉమ్మడి ఖమ్మం?వరంగల్?నల్గొండ స్థానాన్ని ఎన్డీయే మిత్రపక్షమైన జనసేనకు కేటాయించక తప్పని పరిస్థితి ముంచుకొచ్చింది. జాతీయ స్థాయిలో ఎన్డీయే భాగస్వామిగా ఉన్న పవన్ కల్యాణ్ ప్రతిపాదనను తేలిగ్గా కొట్టిపారేయలేని సంకట స్థితిలో ఢిల్లీ పెద్దలు పడటంతో, తెలంగాణ బీజేపీ వర్గాల్లో అంతర్గత కలకలం రాజుకుంది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్, సహ ఇన్‌చార్జుల పర్యవేక్షణలో జరిగిన ముఖ్యనేతల భేటీలో ఈ పొత్తు వ్యవహారం చర్చనీయాంశమైంది. తెలంగాణలో జనసేనతో బహిరంగంగా పొత్తు పెట్టుకుంటే అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు ఆంధ్రా సెంటిమెంట్‌ను మళ్లీ రగల్చే అవకాశం ఉందంటూ కొందరు స్థానిక నాయకులు ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ–బీజేపీ–జనసేన కూటమి విజయవంతంగా నడుస్తున్న తరుణంలో, పొరుగు రాష్ట్రంలో జనసేనను ఒంటరిని చేస్తే జాతీయ కూటమి ధర్మానికి విఘాతం కలుగుతుందనేది ఢిల్లీ నాయకత్వం గట్టి అభిప్రాయం. దీంతో స్థానిక సెంటిమెంట్ కంటే జాతీయ సమీకరణలకే పెద్దపీట వేయక తప్పదనే ముగింపునకు కమలనాథులు వచ్చారు. ఈ రాజకీయ పరిణామాల క్రమంలోనే, బీజేపీ తరఫున రేసులో ఉన్న ఆశావహుల వివరాలతో పాటు జనసేన అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు పేరును కూడా కేంద్ర కమిటీకి నివేదించినట్లు వార్తలు వస్తున్నాయి. మాజీ హెల్త్ డైరెక్టర్‌గా, నిరుద్యోగ, ఉద్యోగ, వైద్య వర్గాలలో స్పష్టమైన గుర్తింపు పొందిన గడల శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో ముందంజలో ఉన్నారు. పవన్ కల్యాణ్ ఇప్పటికే ఆయన అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించి, నియోజకవర్గ సమన్వయకర్తలను నియమించి ప్రచారాన్ని వేగవంతం చేయడం వల్ల ఆ స్థానంలో జనసేన నిర్మాణాత్మకమైన పట్టు సాధించింది. పట్టభద్రుల నియోజకవర్గాల్లో పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా వ్యక్తుల ఇమేజ్, ఓటు బ్యాంక్ నెట్‌వర్క్ ప్రాధాన్యత వహిస్తాయి. ఈ కోణంలో చూస్తే బీజేపీ తరఫున ప్రతిపాదనలో ఉన్న అభ్యర్థుల కంటే గడల శ్రీనివాసరావు వద్ద ఉన్న సోషల్ ఈక్వేషన్స్, ఓటర్ల కనెక్టివిటీ మెరుగ్గా ఉన్నాయనే ప్రచారం ఉంది. దీంతో నేరుగా పొత్తు ప్రకటన చేయకపోయినా, పరోక్షంగానైనా కమలదళం గడల శ్రీనివాసరావుకే మద్దతు పలకడం ద్వారా రెండు పార్టీల ఉమ్మడి ఓటు బ్యాంక్‌ను విడిపోకుండా కాపాడుకోవచ్చని బీజేపీ వ్యూహకర్తలు అంచనా వేస్తున్నారు.టీజేఎస్–వామ పక్షాల కూటమి కూడా పోటీ చేసే అవకాశం ఉండటంతో ప్రాధాన్యత ఓటింగ్ విధానంలో ఎన్డీయే కూటమి తరఫున ఒకే బలమైన అభ్యర్థి ఉంటేనే గెలుపు అవకాశాలు మెండుగా ఉంటాయని లెక్కలు వేస్తున్నారు. ఒకవేళ బీజేపీ, జనసేన వేర్వేరుగా పోటీ చేస్తే ఓట్లు చీలిపోయి మూడో పక్షానికి లాభం చేకూరుతుందనే ముందస్తు హెచ్చరికలు ఢిల్లీ పెద్దల నిర్ణయాన్ని ప్రభావితం చేశాయి. తెలంగాణలో ఒంటరి పోరు అని పైకి ఎంత బీరాలు పలికినా, మిత్రధర్మం , గెలుపు గుర్రాల సమీకరణాల దృష్ట్యా జనసేనకు జై కొట్టక తప్పని సీన్ కమలనాథులకు ఎదురైంది. చివరకు ఖమ్మం–వరంగల్–నల్గొండ బరిలో బీజేపీ–జనసేనల మధ్య అంతర్గత అవగాహన కుదిరితే, కాంగ్రెస్–లెఫ్ట్–బీఆర్ఎస్ బహుముఖ పోటీ నడుమ ఈ పట్టభద్రుల పోరు మరింత ఆసక్తికరమైన రాజకీయ రణరంగంగా మారడం ఖాయం.

ఆర్టీపీపీ విద్యుత్ ఉత్పత్తి సంక్షోభం



కడప : ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో ఉన్న డాక్టర్ ఎంవీఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఆర్టీపీపీ) ప్రస్తుతం తీవ్రమైన విద్యుత్ ఉత్పత్తి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. బొగ్గు మరియు నీటి కొరత కారణంగా ఈ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి తీవ్రంగా ప్రభావితమైంది. ఈ ప్లాంట్‌లో మొత్తం ఆరు యూనిట్ల ద్వారా 1650 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరగాల్సి ఉంది, కానీ ప్రస్తుతం కేవలం 1050 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి మాత్రమే జరుగుతోంది. ఈ పరిస్థితి, ముఖ్యంగా బొగ్గు నిల్వలు కేవలం మూడు రోజులకు సరిపడే స్థాయిలో ఉన్నప్పుడు, విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోతుందనే భయాన్ని కలిగిస్తోంది. ప్లాంట్‌కు రోజుకు 21 వేల టన్నుల బొగ్గు అవసరం, కానీ ప్రస్తుతం అందుబాటులో ఉన్న బొగ్గు నిల్వలు తక్కువగా ఉండటం వల్ల విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయబడే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, ప్లాంట్‌కు రోజుకు 70 క్యూసెక్కుల నీరు అవసరం, కానీ వర్షాలు లేకపోవడం వల్ల నీటి కొరత కూడా తీవ్రంగా ఉంది. ఈ పరిస్థితి, గతంలో కూడా ఇలాంటి సమస్యలు ఎదుర్కొన్న ఆర్టీపీపీకి, ఇప్పుడు మరింత కష్టమైన దశలోకి తీసుకెళ్లింది.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, 2014 నుండి 2019 మధ్య కాలంలో ఆర్టీపీపీకి బొగ్గు కొరత సమస్యలు ఎదురయ్యాయి.

అయితే, ఆసమయంలో జగన్ తీసుకున్న చర్యల వల్ల బొగ్గు నిల్వలు 3 లక్షల టన్నుల వరకు చేరాయి. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా, ఈ ప్లాంట్ మళ్లీ పాత సమస్యలతో బాధపడుతోంది. ఆర్టీపీపీ ప్రధాన ఇంజనీర్ వాసుదేవరావు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్లాంట్‌లో కేవలం మూడు రోజులకు సరిపడే బొగ్గు నిల్వలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి 1000 నుండి 1050 మెగావాట్ల మధ్య జరుగుతోంది, కానీ నీటి లభ్యత తక్కువగా ఉండటం వల్ల పరిస్థితి మరింత కష్టంగా మారుతోంది. ఏపీజెన్‌కో యాజమాన్యం ఆదేశాల మేరకు మాత్రమే ఉత్పత్తి కొనసాగుతోంది.ఈ పరిస్థితి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయబడితే, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు.

విద్యుత్ సరఫరా నిలిచిపోతే, వ్యాపారాలు, విద్యా సంస్థలు, మరియు ఇతర సేవలు ప్రభావితమవుతాయి. ప్రజలు ప్రభుత్వానికి ఈ సమస్యను పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి పెరగడానికి

అవసరమైన బొగ్గు మరియు నీటి నిల్వలను పెంచడం, అలాగే ప్లాంట్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం అత్యంత అవసరం. ఈ పరిస్థితి పరిష్కరించకపోతే, రాయలసీమలో విద్యుత్ ఉత్పత్తి మరింత కష్టంగా మారవచ్చు.

ఏసీబీ హంట్... భయపడుతున్న అవినీతి అధికారులు..

హైదరాబాద్, : పుట్టల నుంచి పాములు బయటికి వస్తున్నాయి అనే విధంగా తెలంగాణలో అవినీతి అధికారుల బాగోతం ఒక్కొక్కటిగా బయటపడుతోంది. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో ఏసీబీ దాడులు ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా సాగుతున్నాయి. ఇన్నాళ్లుగా చిన్న స్థాయి అధికారుల మీద పడ్డ శాఖ ఇప్పుడు పెద్ద తలకాయల మీద దృష్టి పెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏసీబీకి పూర్తి స్థాయి స్వేచ్ఛ ఇవ్వడంతో అధికారులు ఎవరిని వదిలిపెట్టకుండా దూకుడు ప్రదర్శిస్తున్నారు. కేవలం సాధారణ తనిఖీలు కాకుండా పక్కా సమాచారంతో రాష్ట్రవ్యాప్తంగా దాడులు నిర్వహిస్తూ అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో వేళ్లూనుకున్న లంచావతారాలను పట్టుకోవడానికి ఏకంగా ఒక పెద్ద వ్యూహాత్మక ఆపరేషన్‌ను ప్రారంభించారు.అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇప్పటివరకు ప్రధానంగా రెవెన్యూ, నీటిపారుదల, అటవీ, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్, పోలీస్ శాఖల మీదనే ప్రధానంగా దృష్టి సారించారు. ఈ దాడులలో పట్టుబడిన వారిలో ఎక్కువగా గ్రూప్ వన్, గ్రూప్ టూ కేడర్‌కు చెందిన అధికారులే ఉన్నారు. అయితే ఇప్పుడు క్షేత్రస్థాయి అధికారులతో పాటు ఏకంగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల అవినీతి బాగోతం మీద కూడా ఏసీబీ దృష్టి సారించినట్లు స్పష్టమైన సమాచారం వస్తోంది. ఇటీవల పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ డీఎస్పీ సంగిరెడ్డి భీమిరెడ్డిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేయడం సంచలనం సృష్టించింది. సరిగ్గా 2019 నాటి పాత కేసును మళ్లీ తవ్వి తీసిన పోలీసులు అతని అక్రమ సామ్రాజ్యాన్ని మొత్తం బట్టబయలు చేశారు. కేవలం ఒక డీఎస్పీ స్థాయి అధికారి ఏకంగా నూట యాభై కోట్ల రూపాయలకు పైగా అక్రమ ఆస్తులను కూడబెట్టడం అందరినీ విస్మయానికి గురిచేసింది.ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసిన ఒక ఏఈ స్థాయి అధికారి కూడా నూట యాభై కోట్ల రూపాయలకు పైగా అక్రమ ఆస్తులతో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. అయితే వీరంతా కూడా కేవలం బినామీలు మాత్రమేనని, అసలు సూత్రధారులు, పాత్రధారులు తెరవెనుక వేరే ఉన్నారని నిఘా వర్గాలు



అధికారుల పనితీరు తీవ్ర వివాదాస్పదంగా మారుతోంది. వారంతా నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఆస్తులు సంపాదించారనే పక్కా ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఏసీబీ అధికారులు సమగ్రమైన వివరాలు సేకరించి రంగంలోకి దిగారు. అక్రమంగా సంపాదించిన అధికారుల చిట్టా మొత్తం సిద్ధం చేసుకున్న అధికారులు త్వరలోనే వారిని అరెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ పరిణామాలు రాష్ట్ర బ్యూరోక్రసీలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.తెలంగాణ అవినీతి నిరోధక శాఖ దాడుల వెనుక సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో తిరుగులేకుండా చెలామణి అయిన కొందరు ఉన్నతాధికారులు ఇప్పుడు ఏసీబీ నిఘా నీడలో భయంతో వణికిపోతున్నారు. పదేళ్ల కాలంలో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దోచుకున్న నాయకులకు కొమ్ముకాసిన కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఇప్పుడు ఏసీబీ ఉచ్చులో చిక్కుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. పాముల వేట ముగిసి ఇప్పుడు అసలైన అనకొండల గుట్టు రట్టవుతుండటంతో రాజకీయ వర్గాల్లో కూడా తీవ్ర చర్చ జరుగుతోంది. కేవలం నోటీసులు ఇవ్వడమే కాకుండా వేల కోట్ల విలువైన బినామీ ఆస్తులను జప్తు చేసే దిశగా ప్రభుత్వం పావులు కదుపుతోంది. ఈ దాడులతో కింది స్థాయి ఉద్యోగులు సైతం లంచాలు తీసుకోవడానికి భయపడేలా అధికార యంత్రాంగంలో ఒక సరికొత్త భయం, స్పష్టమైన మార్పు స్పష్టంగా కనిపిస్తున్నాయి

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కరవు

మండలాల జాబితాపై బండి సంజయ్ విమర్శలు

-కరవు మండలాల జాబితా అశాస్త్రీయమన్న బండి సంజయ్



కరీంనగర్ పార్లమెంట్ పరిధికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ 35 శాతం వర్షపాతం లోటు ఉన్న మండలాలను కూడా విస్మరించారని ఆగ్రహం తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కరవు మండలాల జాబితాపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ జాబితా అత్యంత అశాస్త్రీయంగా, పక్షపాత ధోరణితో ఉందని ఆయన ఆరోపించారు. కేవలం మొక్కుబడిగా ఈ జాబితాను తయారు చేశారని మండిపడ్డారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గానికి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని బండి సంజయ్ అన్నారు. 35 శాతం వర్షపాతం లోటు ఉన్న మండలాలను కూడా జాబితాలో చేర్చకపోవడం ప్రభుత్వ ఉద్దేశాన్ని స్పష్టం చేస్తోందన్నారు. హుస్నాబాద్, వేములవాడ, సిరిసిల్ల, మానకొండూరు, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లోని తీవ్ర కరవు పరిస్థితులు ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. పంట పొలాలు బీళ్లుగా మారినా, ప్రజలు తాగునీటి ఎద్దడితో అల్లాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నష్టపరిహారం ఖర్చులు తప్పించుకోవాలనే ఉద్దేశంతోనే కరీంనగర్‌ను ఉద్దేశపూర్వకంగా విస్మరించారా? అని ఆయన నిలదీశారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి రైతులతో మాట్లాడితేనే కరవు తీవ్రత స్పష్టంగా తెలుస్తుందని సూచించారు. కరవు మండలాలను ఏ ప్రాతిపదికన, ఏ గణాంకాల ఆధారంగా గుర్తించారో తెలుపుతూ ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి వర్షపాతం లోటు, సాగు విస్తీర్ణం, పంట నష్టం, భూమిలో తేమ వంటి అంశాలను విడివిడిగా పరిశీలించి, అర్హులైన అన్ని మండలాలను జాబితాలో చేర్చాలని కోరారు. ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

పాదయాత్రకు అంతా సిద్ధం

కడప: గత కొన్నాళ్ళుగా పాదయాత్ర చేస్తాను అని చెప్తూ వస్తోన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా పాదయాత్రపై కీలక వ్యాఖ్యలు చేసారు. స్థానిక సంస్థల ఎన్నికల ఉత్కంఠ నడుస్తున్న వేళ, తన సొంత నియోజకవర్గమైన పులివెందుల వేదికగా ఆయన క్యాడర్‌లో సరికొత్త జోష్ నింపే ప్రయత్నం చేసారు. ఈ సందర్భంగా రాబోయే సెప్టెంబర్ నెల నుంచి తాను రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వం రెండేళ్లలోనే తుడిచిపెట్టుకుపోతుందని జగన్ ధీమా వ్యక్తం చేయడం గమనార్హం.వైసీపీ కార్యకర్తలకు జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ ప్రతి ఒక్కరికీ తోడుగా ఉంటానని జగన్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఒక వర్గం సమయం నడుస్తోందని, భవిష్యత్తులో తమ సమయం తప్పక వస్తుందని వ్యాఖ్యానిం చారు. అన్యాయం చేసిన ఎవరినీ వదిలిపెట్టబోమని, అన్నింటికీ వడ్డీతో సహా చెల్లిస్తామని పోలీసులకు జగన్ వార్నింగ్ ఇచ్చారు. తనపై రాజకీయంగా అన్యాయం చేయాలనుకుంటే ఎంతమంది వచ్చినా ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ తనకు అండగా నిలిచే పులివెందుల ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ తాజా ప్రకటనపై రాజకీయ వర్గాల్లో భిన్నమైన విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు వైఎస్ జగన్ పాదయాత్ర ప్రకటన ద్వారా పార్టీ శ్రేణుల్లో స్థానిక ఎన్నికల వేళ భరోసా నింపే ప్రయత్నం చేస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక సెప్టెంబర్ రెండు నుంచి జగన్ పాదయాత్ర మొదలుపెట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరోవైపు, అధికారంలో ఉన్న కూటమి నేతలు ఈ వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు. ఓటమి నైరాశ్యంతోనే జగన్ పోలీసులపై, ప్రభుత్వంపై ఇలాంటి బెదిరింపు ధోరణి వ్యాఖ్యలు చేస్తున్నారని అధికార పక్ష నేతలు విమర్శిస్తున్నారు.

జగన్ సొంతూరులో షాక్

వైఎస్ జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలో వైఎస్సార్‌సీపీకి ఊహించని షాక్ తగిలింది. పులివెందుల నియోజకవర్గంలోని 65 ఎంపీటీసీ స్థానాలకు 64 ఏకగ్రీవం అయ్యాయి. అలాగే 7 జెడ్పీటీసీ స్థానాలకుగాను 3 ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీలో కూడా మొత్తం 40 వార్డులకుగానూ 20 వార్డులు కూటమి ఖాతాలోకి చేరాయి..వైఎస్ జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో కూటమి ఘన విజయం సాధించింది. పులివెందుల నియోజకవర్గంలోని 65 ఎంపీటీసీ స్థానాలకుగాను 64 ఏకగ్రీవమయ్యాయి. అలాగే నియోజకవర్గ పరిధిలో ఉన్న 7 జెడ్పీటీసీ స్థానాలకు 3 ఏకగ్రీవం అయ్యాయి. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏకగ్రీవాలను ప్రకటించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఒకే నామినేషన్ దాఖలైన చోట ఏకగ్రీవాలను ప్రకటించారు. ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు ప్రకటిస్తున్నారు. పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండలంలో 18 ఎంపీటీసీలకు 17 ఏకగ్రీవం అయ్యాయి.. వీటిలో టీడీపీకి 15, జనసేన పార్టీ, బీజేపీలకు చెరొకటి చొప్పున ఏకగ్రీవం అయ్యాయి. కేవలం అల్లిరెడ్డిపల్లె ఎంపీటీసీ స్థానానికి మాత్రమే పోలింగ్ జరగనుంది.పులివెందుల మండలంలోని ఐదు ఎంపీటీసీ స్థానాలు, వేముల మండలంలోని 8 ఎంపీటీసీ స్థానాలు,
చక్రాయపేట మండలంలోని 9 ఎంపీటీసీ స్థానాలు, తొండూరు మండలంలోని 8 ఎంపీటీసీ స్థానాల్లోనూ టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సింహాద్రిపురం మండలంలోని 8 ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. వైఎస్ కుటుంబం సొంత ఊరైన సింహాద్రిపురం మండలంలోని బలపనూరు ఎంపీటీసీ స్థానం టీడీపీకి ఏకగ్రీవమైంది. పులివెందుల నియోజకవర్గం పరిధిలోని 7 జెడ్పీటీసీలలో కూటమికి మూడుస్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిలో సింహాద్రిపురంలో వైఎస్సార్‌సీపీ అసలు నామినేషనే వేయలేదు. తొండూరు, చక్రాయపేటల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినా ఉపసంహరించుకున్నారు.. దీంతో ఈ మూడు ఏకగ్రీవం అయ్యాయి. కూటమికి ఏకగ్రీవమైన 64 ఎంపీటీసీల్లో చాలావరకు వైఎస్సార్‌సీపీ అసలు నామినేషన్లు దాఖలు చేయలేదు..
చెన్నూరు, సీకే దిన్నె, వల్లూరు, వీరపనాయనిపల్లె, పెండ్లిమర్రి జెడ్పీటీసీలు టీడీపీకి.. కమలాపురం జనసేనకు ఏకగ్రీవమయ్యాయి. ఇటు జమ్మలమడుగు నియోజకవర్గంలోని మూడు జెడ్పీటీసీలు (ముద్దనూరు, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల) బీజేపీకి ఏకగ్రీవం అయ్యాయి. కొండాపురం జెడ్పీటీసీ టీడీపీకి ఏకగ్రీవం అయ్యింది. ఇటు బద్వేలు నియోజకవర్గంలో 7 జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి.. వాటిలో పోరుమామిళ్ల, బద్వేలు,
అట్లూరు టీడీపీకి ఏకగ్రీవం అయ్యాయి. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజకవర్గంలోని చాపాడు, రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లి, సిద్ధవటం టీడీపీ అభ్యర్థులకు ఏకగ్రీవం అయ్యాయి. మొత్తం మీద కడప జిల్లాలో కూటమికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు ఏకగ్రీవాలు అయ్యాయి. ఇటు వైఎస్ జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో 40 వార్డులకుగానూ కూటమికి 20 వార్డుల్ని ఏకగ్రీవం అయ్యాయి. ఇప్పుడు ఎంపీటీసీ, జెడ్పీటీసీలు కూడా కూటమికి ఏకగ్రీవం అయ్యాయి.

పంటల మార్పిడి సాధ్యమేనా?

నిజామాబాద్,, : తెలంగాణలో రబీ వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లు ఎదురయ్యేలా ఉన్నాయి. గత దశాబ్ద కాలంలో రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం నాలుగు రెట్లకు పైగా పెరగడంతో.. ఇప్పుడు పంటల మార్పిడి అంత సులభం కాదని నిపుణులు అంటున్నారు. సాగునీటి ప్రాజెక్టుల విస్తరణ, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు భరోసా, రైతుల ప్రాధాన్యం వెరసి వరి తెలంగాణలో ప్రధాన రబీ పంటగా స్థిరపడిందని చెబుతున్నారు.అయితే, రానున్న కాలంలో నీటి లభ్యతపై ఆందోళనలు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం వంటి అంశాలు ప్రభుత్వం పంటల మార్పిడిపై దృష్టి సారించేలా చేస్తున్నాయి.కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. 2023?24 రబీ సీజన్‌లో తెలంగాణలో 52.02 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ప్రధాన రబీ వరి సాగు రాష్ట్రాల మొత్తం విస్తీర్ణంలో ఇది 51.38 శాతంగా ఉంది. ఈ జాబితాలో తమిళనాడు 29.13 లక్షల ఎకరాలతో, ఆంధ్రప్రదేశ్ 14.16 లక్షల ఎకరాలతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. కేరళలో 1.78 లక్షల ఎకరాలు, ఇతర రాష్ట్రాల్లో కలిపి మరో 4.15 లక్షల ఎకరాల్లో రబీ వరి సాగైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం పెరిగిన తీరు ఈ మార్పును మరింత స్పష్టం చేస్తోంది. 2014?15లో తెలంగాణలో 12.23 లక్షల ఎకరాల్లో మాత్రమే రబీ వరి సాగు కాగా.. 2023?24 నాటికి ఆ విస్తీర్ణం 52.16 లక్షల ఎకరాలకు చేరింది. సాగునీటి సౌకర్యాలు మెరుగుపడటం, వరి సాగుపై రైతులకు ఉన్న అనుభవం, ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనే భరోసా ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. వరి సాగుతో రైతులకు మార్కెట్‌పై కొంత స్పష్టత ఉండటం కూడా ఇతర పంటల వైపు మళ్లేందుకు వెనుకంజ వేయడానికి కారణమవుతోంది.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి 4 నాటికి రాష్ట్రంలో 57.32 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. గత ఏడాది ఇదే సమయానికి నమోదైన 55.36 లక్షల ఎకరాలతో పోలిస్తే ఇది 3.5 శాతం అధికం. రబీ సాగును తగ్గించాలని ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ.. రైతుల స్థాయిలో వరి పంటపై ఆధారపడటం ఇంకా కొనసాగుతోందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.రైతులు పప్పుధాన్యాలు, నూనెగింజలు, తక్కువ నీటితో పండే ఇతర పంటలను పరిశీలించాలని రైతు కమిషన్ సభ్యుడు ఎస్. అన్వేష్ రెడ్డి సూచించారు. అయితే.. పంట మార్పిడి విజయవంతం కావాలంటే రైతులకు సూచనలు ఇవ్వడమే సరిపోదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నాణ్యమైన విత్తనాల లభ్యత, మార్కెట్‌పై భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. నీటి వనరుల పరిరక్షణతో పాటు రైతుల ఆదాయానికి భంగం కలగకుండా పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం కీలకమని అంటున్నారు.

ఇక అర్జిదారు ఇంటికే మీసేవ సేవలు..

హైదరాబాద్ : మీ సేవ కేంద్రాలకు వెళ్లాల్సిన పనిలేదుఇంటికే వద్దకే ప్రతినిధులుటోల్‌ఫ్రీ నంబర్ రిలీజ్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు.తెలంగాణ పౌరులకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, పారదర్శకంగా అందించే దిశగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక అడుగు వేశారు. ప్రభుత్వ సేవలను నేరుగా ప్రజల ఇళ్ల వద్దకే చేర్చేందుకు ఉద్దేశించిన 'మీ సేవ డోర్‌స్టెప్ డెలివరీ' సేవల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. పౌరులు మీ సేవా కేంద్రాలు, ఆధార్ సెంటర్ల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, సుదీర్ఘమైన క్యూలలో నిలబడే ఇబ్బందులకు శాశ్వతంగా చెక్ పెడుతూ ప్రభుత్వం ఈ నూతన సాంకేతిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది.ఇంటి వద్దకే ఆరు రకాల సేవలు 1100 టోల్‌ఫ్రీ నంబర్‌తో బుకింగ్. ఈ పథకం ద్వారా ఆదాయం, కులం, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ నమోదు, వివరాల అప్‌డేట్ సేవలను నేరుగా ఇంటి వద్ద నుంచే పొందే వెసులుబాటు లభిస్తుంది. ప్రజలు కేవలం 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా లేదా మీ సేవా పౌరుల పోర్టల్ ద్వారా తమకు కావలసిన సమయానికి స్లాట్ సేవలను బుక్ చేసుకోవచ్చు. బుక్ చేసుకున్న సమయానికి మీ సేవా ప్రతినిధులు నేరుగా ఇంటికే వచ్చి అవసరమైన వివరాలను నమోదు చేసుకుని, నిబంధనల ప్రకారం వర్తించే రుసుముతో సేవలందిస్తారు.

కాంగ్రెస్ ర్యాలీపై వర్తకుల ఆందోళన...

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబర్ 1న కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రతిపక్ష ఇండియా కూటమి భారీ ర్యాలీకి ప్లాన్ చేసింది. అయితే, ఈ ర్యాలీని వాయిదా వేయాలని, పండగ సమయంలో తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఢిల్లీ వర్తకుల సంఘం కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని కోరింది. పండుగల షాపింగ్ రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో ఈ ర్యాలీ నిర్వహించడం వల్ల 21 ప్రధాన హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో వ్యాపారాలు దెబ్బతిని రూ. 10,000 కోట్ల వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంది.ఈ ర్యాలీని దీపావళి ముగిసిన తర్వాత నవంబర్ 10 వరకు వాయిదా వేయాలని లేదా వాణిజ్య ప్రాంతాలకు దూరంగా వేరే ప్రాంతానికి మార్చాలని వర్తకుల సంఘం కాంగ్రెస్‌ను అభ్యర్థించింది. కాగా, ఈ ర్యాలీకి దాదాపు 10 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ పేర్కొంది. రాహుల్ గాంధీకి రాసిన లేఖలో ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ ఛైర్మన్ బ్రజేష్ గోయల్ , నవంబర్ 1 తేదీల్లో రోడ్ల దిగ్బంధం, ట్రాఫిక్ ఆంక్షల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. పండుగ సీజన్‌లో కస్టమర్లు దుకాణాలకు రాలేరని వ్యాపారులు భయపడుతున్నారని ఆయన పేర్కొన్నారు.సీటీఐ ప్రకారం.. 10 లక్షల మంది తరలివస్తే ఢిల్లీలోకి 15,000 నుంచి 20,000 వరకు వాహనాలు వచ్చే అవకాశం ఉంది. వీటిలో 10,000 నుంచి 12,000 బస్సులు, 5,000 నుంచి 7,000 వరకు కార్లు, మినీ బస్సులు, టెంపో ట్రావెలర్లు ఉండొచ్చు. రామ్‌లీలా మైదానం పరిసర ప్రాంతాల్లో కనీసం 200 వాహనాలకు కూడా పార్కింగ్ సదుపాయం లేనప్పుడు ఈ వాహనాలన్నింటినీ ఎక్కడ పార్క్ చేస్తారని ఆ సంస్థ ప్రశ్నించింది. పాత ఢిల్లీలోని 10 నుంచి 12 అడుగుల వెడల్పు మాత్రమే ఉన్న ఇరుకైన వీధుల్లో ట్రాఫిక్ స్తంభించిపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఆ వీధుల్లో ఒక ట్రక్కు నిలిచిపోయినా గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడతాయని తెలిపింది.ర్యాలీ వల్ల తీవ్రంగా ప్రభావితమయ్యే 21 మార్కెట్లను అఐ గుర్తించింది. వీటిలో చాందినీ చౌక్, సదర్ బజార్, ఖారీ బావోలీ, భాగీరథ్ ప్యాలెస్, చాబ్రీ బజార్, కశ్మీరీ గేట్, కరోల్ బాగ్, దరియాగంజ్, పహార్‌గంజ్, జామా మసీదు, లాజ్‌పత్ రాయ్ మార్కెట్‌లు ఉన్నాయి. అక్టోబర్ 10న జంతర్ మంతర్ వద్ద జరిగిన



కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ.. దాదాపు 4,000 మంది గుమిగూడటం వల్లే సెంట్రల్ ఢిల్లీలో రాకపోకలకు ఆటంకం ఏర్పడి వ్యాపారులకు రూ. 3,000 కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపింది. ఇక నవంబర్ 1 నాటి ర్యాలీ వల్ల పాత ఢిల్లీలోని వాణిజ్య కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయి రూ. 10,000 కోట్ల వరకు నష్టం వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది.ర్యాలీని వాయిదా వేయడం సాధ్యం కాకపోతే ప్రత్యామ్నాయ వేదికలుగా బూరారీ గ్రౌండ్ లేదా జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలను ఎంపిక చేసుకోవాలని ప్రతిపాదించింది. పండుగ సీజన్‌లో వ్యాపారాలకు నష్టం వాటిల్లకుండా వర్తకుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ నాయకత్వాన్ని అర్థించింది.ఢిల్లీ వర్తకుల సంఘం ఆందోళనపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. వ్యాపారులకు మద్దతు తెలుపుతూ, ప్రభుత్వం మెట్రో సేవలను నిలిపివేసి, రోడ్లను మూసివేసి, రాజధానిని లాక్‌డౌన్ చేయడం ద్వారా వ్యాపారాలను దెబ్బతీసిందని ఆరోపించారు. ఈ ఆటంకాలను తన 'ఓటు చోరీ' ఆరోపణలతో ముడిపెడుతూ.. 'నాలుగో నిందితుడు'చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి ప్రధాని నరేంద్ర మోదీ తొలగించాలని డిమాండ్ చేశారు."ఢిల్లీలోని ప్రతి వ్యాపారవేత్తకు ఒకటే చెబుతున్నాను.. మేము మిమ్మల్ని అభిమానిస్తున్నాం.. మీ మాట వింటున్నాం. ప్రభుత్వం మెట్రోను ఆపేసింది, రోడ్లను మూసేసింది, మన రాజధానిని లాక్‌డౌన్ చేసింది. ఓటు చోరీ జరిగినప్పుడు ఏదీ సురక్షితంగా ఉండదు.. మీ షాపు, మీ పొదుపు, మీ పిల్లల భవిష్యత్తు కూడా. నాలుగో నిందితుడు అయిన జ్ఞానేష్ కుమార్‌ను తొలగించమని మోదీకి చెప్పండి.. ఆందోళనలు 30 సెకన్లలో ఆగిపోతాయి" అని రాహుల్ పేర్కొన్నారు.

మంత్రుల పక్కచూపులు...!

నల్గొండ, : తెలంగాణ కాంగ్రెస్ లో అప్పుడే 2028 అసెంబ్లీ ఎన్నికల హడావిడి కనిపిస్తోంది. ముఖ్యంగా పలువురు మంత్రులు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఇప్పటి నుంచే వ్యూహాలు రచిస్తున్నారు. కొందరు మంత్రులు తమ సొంత నియోజకవర్గాలను కాదని, ఇతర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇది కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. నియోజకవర్గాల పునర్విభజన, రిజర్వేషన్ల మార్పులపై వస్తున్న ఊహాగానాలే ఈ ముందస్తు వ్యూహాలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది.ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్, నల్గొండ తదితర ఉమ్మడి జిల్లాలకు చెందిన మంత్రులు నియోజకవర్గాలవారీగా రహస్య సర్వేలు చేయించుకుంటున్నట్లు సమాచారం. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానాల్లో మారుతున్న రాజకీయ సమీకరణాలను బేరీజు వేసుకోవడంతో పాటు, భవిష్యత్తులో రిజర్వేషన్లు మారితే పోటీ చేయడానికి అనుకూలమైన ప్రత్యామ్నాయ స్థానాలను గుర్తించే పనిలో ఈ సర్వేలు ఉన్నాయి.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇద్దరు మంత్రులు ఇప్పటికే సర్వే సంస్థల ద్వారా క్షేత్రస్థాయి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. ముఖ్యంగా వైరా నియోజకవర్గంపై కన్నేసిన ఒక కీలక మంత్రి, అక్కడ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ స్థానిక నాయకులతో మమేకమవుతున్నారు. మరో మంత్రి కొత్తగూడెం నియోజకవర్గంపై దృష్టి పెట్టడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ శిబిరాల్లో కలవరం రేపుతోంది. ఈ పరిణామాలు అధికార కూటమిలోని మిత్రపక్షమైన సీపీఐ శ్రేణుల్లోనూ ఆందోళనకు దారితీశాయి.ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఒక సీనియర్ మంత్రి తన సొంత నియోజకవర్గంపై పట్టుసడలకుండానే, ముందు జాగ్రత్తగా జిల్లావ్యాప్తంగా ఒక సర్వేను చేయించినట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో ఎదురయ్యే రాజకీయ సవాళ్లను ముందే అంచనా వేయడంలో భాగంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనూ మంత్రులు, కీలక నాయకులు ప్రత్యామ్నాయ నియోజకవర్గాలపై కన్నేయడం చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గాల సరిహద్దులు మారుతాయనే అంచనాలతో కొందరు నేతలు ఇప్పటి నుంచే తమ అనుచరుల ద్వారా గ్రౌండ్ రియాలిటీపై ఆరా తీస్తున్నారు.కేవలం అసెంబ్లీ స్థానాల మార్పు కోసమే కాకుండా, కొందరు మంత్రులు జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఒక మంత్రి పార్లమెంట్ ఎన్నికల బరిలోకి దిగే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే కేంద్ర రాజకీయాల్లో తన ప్రభావాన్ని మరింత పెంచుకోవాలని ఆయన వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు.ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే మంత్రులు ఈ విధంగా ప్రత్యామ్నాయ స్థానాల కోసం సర్వేలు నిర్వహించడం, రాజకీయ వర్గాల్లో అనేక అనుమానాలకు తావిస్తోంది. సొంత నియోజకవర్గాలపై నమ్మకం సడలిపోతోందా? లేక రాబోయే కాలంలో పార్టీలో లేదా ప్రభుత్వంలో జరగబోయే సమీకరణాల మార్పులను వారు ముందే పసిగట్టారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ, 2028 ఎన్నికల సమరం కాంగ్రెస్ పార్టీలో ముందే మొదలైంది. అధికార పీఠాన్ని కాపాడుకోవడానికి నాయకులు వేస్తున్న ఈ ముందస్తు అడుగులు రాబోయే రోజుల్లో పెను మార్పులకు నాంది పలికే అవకాశం ఉంది.

కాంగ్రెస్ టార్గెట్ మిషన్ 100!



హైదరాబాద్: మరోసారి అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ గట్టిగా ట్రై చేస్తోంది. క్షేత్రస్థాయి సమీకరణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ సంస్థాగత బలాన్ని నమ్ముకుని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో '100 సీట్లు' సాధించడమే లక్ష్యంగా హస్తం పార్టీ అడుగులు వేస్తోంది. తాజాగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో ఇదే విషయాన్ని వెల్లడించారు. బీఆర్ఎస్, బీజేపీలపై నిప్పులు చెరిగిన ఆయన.. కాంగ్రెస్ పునరాగమనంపై తిరుగులేని ధీమాను వ్యక్తం చేశారు.ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ గ్రౌండ్ రియాలిటీని విస్మరించి బతుకుతోందని మహేష్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. కేటీఆర్, హరీష్ రావులు వాస్తవాలు తెలుసుకోకుండా ఇంకా అధికార దర్పం తాలూకు భ్రమల్లోనే ఉన్నారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులకు కారణమైన ప్రకృతి విపత్తు ఎల్ నినో ప్రభావాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటూ హరీష్ రావు అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్‌ను అందరూ మేధావి అనుకుంటారని, కానీ భవిష్యత్తుపై కనీస ఆలోచన లేకుండా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందే ఆయనని ధ్వజమెత్తారు.ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రస్తుత పాలనాపరమైన, ప్రజల సమస్యలన్నింటికీ నవంబర్ నెలాఖరు నాటికి పూర్తి పరిష్కారం లభిస్తుందని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. నవంబర్ తర్వాత నుంచి కాంగ్రెస్ శ్రేణులు పూర్తిస్థాయి ఎన్నికల మోడ్‌లోకి వెళ్లనున్నాయి. ఎమ్మెల్యేలు ఇప్పటికే గ్రౌండ్‌లో దూకుడు పెంచారని, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు క్షేత్రస్థాయిలో పార్టీకి ఉన్న ఆదరణకు నిదర్శనమని గుర్తుచేశారు. "ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ ప్రజా క్షేత్రంలో నిలిచే పార్టీ మాత్రమే శాశ్వతం. కాంగ్రెస్‌కు ఉన్న అసలైన బలం దాని సంస్థాగత పునాదే" అని ఆయన తేల్చిచెప్పారు.ప్రభుత్వానికి, పార్టీకి మధ్య ఉన్న సమన్వయంపై వస్తున్న ఊహాగానాలకు మహేష్ కుమార్ గౌడ్ గట్టిగా చెక్ పెట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ వ్యవహారాల్లో తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని తెలిపారు. సీఎం, పీసీసీ అధ్యక్షుడి మధ్య ప్రస్తుతం ఉన్నంతటి పరస్పర సమన్వయం, సయోధ్య దేశంలో ఏ రాష్ట్రంలోనూ కనిపించదని స్పష్టం చేశారు. నాయకుల మధ్య అంతర్గత కలహాలకు తావులేకుండా ఒకే తాటిపై నడుస్తున్నామని వెల్లడించారు.రాష్ట్రంలో అధికారంలోకి వస్తామంటూ ప్రచారం చేసుకుంటున్న బీజేపీపై పీసీసీ చీఫ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్నారు. ప్రస్తుతం బీజేపీకి ఉన్న 8 మంది లోక్‌సభ ఎంపీల్లో ఇద్దరు గెలిస్తేనే ఎక్కువని, అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తున్న 8 మంది ఎమ్మెల్యేల్లో ఒక్కరు కూడా తిరిగి గెలవరని జోస్యం చెప్పారు. ముఖ్యంగా బీజేపీ బలంగా భావించే ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల్లో కనీసం 40 శాతం అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుని తన సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వేగంగా అమలు చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ వివరించారు. అర్హులైన పేదలందరికీ సన్నబియ్యం పంపిణీ, వేలాది మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో లబ్ధిదారులంతా కాంగ్రెస్ వెంటే ఉన్నారని చెప్పారు. ఇప్పటికే అందించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్హులైన యువతకు అందించిన దాదాపు 90 వేల ఉద్యోగాలే తమకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్‌ను మళ్లీ తిరుగులేని మెజారిటీతో గద్దెనెక్కిస్తాయని, 100 స్థానాల విజయమే తమ అంతిమ లక్ష్యమని ఆయన తేల్చిచెప్పారు.

పత్తికి మద్దతు ధర 12 వేల, రూపాయలు కేటాయించాలి

రాజన్న సిరిసిల్ల : వేములవాడ పట్టణ కేంద్రంలో పత్రిక సమావేశం సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం తరపున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఈ సంవత్సరం పత్తి రైతులకు సరైన వర్షాభావం అనుకూలించకపోవడం వల్ల పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి ఈ సంవత్సరం కనబడడం లేదు. ఎకరానికి 6, నుంచి,8, క్వింటాళ్ల మధ్యల పత్తి వచ్చే పరిస్థితి లేకపోవడం వల్ల పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి కనబడడం లేదు అందువల్ల పత్తికి మద్దతు ధర యుద్ధ ప్రాతిపదిగిన 12 వేల రూపాయలు క్వింటాలకు నిర్ణయించాలి. అదే సందర్భంలో గ్రామీణ ప్రాంతా ప్రజానీకానికి తీవ్ర వర్షాభావం నేపథ్యంలో,ఇ ప్పటి నుంచే పనులు లేని పరిస్థితులు కనబడుతున్నాయి. జాతీయ ఉపాధి హామీ పథకం కింద పట్టణ మరియు గ్రామీణ ప్రాంత వాసులకు 200 రోజులు పని కల్పించి రోజువారి వేతనం 600 చెల్లించే విధంగా అమలు జరగాలని, అదే సందర్భంలో కరువు నేపథ్యంలో మరి ఈరోజు మార్కెట్లో బియ్యం ధరలు అడ్డగోలుగా పెరిగిన సందర్భంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి పౌరునికి 12 , కేజీల బియ్యం మరియు 14, రకాల నిత్యవసర వస్తువులు అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం తరఫున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం కార్యదర్శి గురి జాల శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు కుడుకల గిరిబాబు, మరియు జిల్లా నాయకులు రోమాల రవి తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో తెలంగాణ రైతులకు కొత్త కష్టాలు!- వరికి కోతుల బెడద?


నిజామాబాద్, : ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ యాసంగి సాగులో వరికి ప్రత్యామ్నాయ పంటలను వేయాలని ప్రభుత్వం పెచ్చరిస్తోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, నూనెగింజల సాగును ప్రోత్సహించేందుకు సబ్సిడీ విత్తనాలు అందుబాటులోకి తీసుకురావాలని సర్కార్ యోచిస్తోంది. అయితే గ్రామాల్లో కోతుల బెడద రైతులకు కొత్త తలనొప్పిగా మారింది. వరికి ప్రత్యామ్నాయంగా వేసే పంటలను కోతులు దెబ్బతీస్తాయనే భయం రైతుల్లో ఉంది. కోతులను తరిమేందుకు చేసిన ప్రయత్నాలు ఫలితాలు ఇవ్వలేదని రైతులు వాపోతున్నారు.తెలంగాణలో రానున్న యాసంగి సీజన్ సాగుపై రైతుల్లో ఇప్పటినుంచే తీవ్ర ఆందోళన మొదలైంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉందని.. జలాశయాల్లో నీటి లభ్యతపై అనిశ్చితి నెలకొందని రాష్ట్ర ప్రభుత్వం.. వరి సాగుకు దూరంగా ఉండాలని అన్నదాతలకు ఇప్పటికే సూచిస్తోంది. తక్కువ నీటితో పండే పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ఇతర ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని తెలంగాణ వ్యవసాయ శాఖ ఇప్పటికే పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. అయితే.. ఈ ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా కోతుల బెడద రైతులను ప్రత్యామ్నాయ పంటలు వేయకుండా మరో అడ్డంకిగా మారుతోంది. పంటలు మార్చాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెబుతున్నా.. వేసిన పంటను కోతుల నుంచి ఎలా కాపాడుకోవాలన్నది రైతులకు ప్రశ్నగా మారింది.వచ్చే యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల నుంచి 75 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. గత యాసంగిలో సుమారు 92 లక్షల ఎకరాల్లో సాగు జరిగింది. అప్పటితో పోలిస్తే ఈసారి సాగు విస్తీర్ణం భారీగా తగ్గే అవకాశాలు ఉన్నట్లు చెబుతోంది. మరోవైపు జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గడం, భూగర్భ జలాల పరిస్థితిపై ఆందోళనల నేపథ్యంలో ఈ సీజన్‌లో సాగు విస్తీర్ణం 50 లక్షల ఎకరాల కంటే తక్కువకు పడిపోవచ్చని కొందరు నిపుణులు భావిస్తున్నారు. వాస్తవంగా ఎంత భూమిలో సాగు జరుగుతుందన్నది నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, రైతులు ఎంచుకునే పంటలపై ఆధారపడి ఉంటుంది.పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ విత్తనాల పంపిణీతోపాటు రైతులకు అనేక అవగాహన కల్పించాలని కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ వంటనూనెల మిషన్ కింద వేరుశనగ, పొద్దుతిరుగుడు, నువ్వులు, కుసుమ వంటి నూనెగింజల సాగును రాష్ట్రంలోని 51,225 ఎకరాల్లో ప్రోత్సహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 28,680 క్వింటాళ్ల విత్తనాలను సిద్ధం చేసింది. ఈ కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రూ. 49 కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. పంట, విత్తన రకం, పథకం నిబంధనలను బట్టి రైతులకు 50 శాతం నుంచి 75 శాతం వరకు సబ్సిడీ లభించే అవకాశం ఉంది.వరి సాగుకు బదులుగా రైతులు ఇతర పంటలు వేసుకోవాలని ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం అన్నదాతలకు మరో కీలక సమస్య ఎదురవుతోంది. అడవుల నుంచి గ్రామాల్లోకి, పంట పొలాల్లోకి వస్తున్న కోతులు.. కూరగాయలు, పప్పుధాన్యాలు, ఇతర పంటలను దెబ్బతీస్తున్నాయని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లలోకి చొరబడి వస్తువులను చిందరవందర చేయడం.. ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం వంటి ఘటనలతో ఇప్పటికే ప్రజలు కోతులు అంటే తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇక గ్రామాల్లో మనుషులపై కోతులు దాడి చేసిన సంఘటనలు కూడా ఈ ఆందోళనకు కారణాలుగా ఉన్నాయి.టమోటా, వంకాయ, బెండకాయ, చిక్కుడు, సొరకాయ, పొట్లకాయ, దోసకాయ, కాకరకాయ, బీరకాయ వంటి కూరగాయలతోపాటు గుమ్మడికాయ, బంగాళాదుంప, బీట్‌రూట్, క్యారెట్ పంటలకు కోతుల వల్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. జొన్న, మొక్కజొన్న, సజ్జలు, వేరుశనగ, పొద్దుతిరుగుడు, చెరకు, కందులు, మినుములు, పెసర్లు, శనగలు, పుచ్చకాయ వంటి పంటలను కూడా కోతుల నుంచి కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉందని పేర్కొంటున్నారు. పంటను ఎన్ని రోజులు కాపాడుకున్నా.. ఒక్కసారి కోతుల గుంపు పొలంప దాడి చేస్తే.. పంట మొత్తం చేతికి అందకుండా పోతుందని వాపోతున్నారు.గతంలో ఈ కోతుల గుంపులను తరిమికొట్టేందుకు ఆయా ప్రాంతాల్లో ఎన్ని ప్రయత్నాలు చేసిన విఫలం అయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో కోతులను పట్టి అడవుల్లోకి తరలించేందుకు ప్రత్యేక సిబ్బందిని ఉపయోగించినా.. ఈ చర్యలు ఆశించిన స్థాయిలో సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు చెబుతున్నారు. రైతులు కొండముచ్చులను ఉపయోగించడం, వాటి బొమ్మలు, అలాంటి వేషధారణలతో కోతులను భయపెట్టే ప్రయత్నాలు చేయడం వంటి చర్యలు చేపట్టినా అవి కొంతవరకే పనిచేస్తున్నాయని అంటున్నారు. గుంపులుగా వచ్చే కోతులను ప్రతిరోజూ పొలాల్లో కాపలా కాసి తరిమేయడం కష్టమని ఆవేదనత వ్యక్తం చేస్తున్నారు.వరికి ప్రత్యామ్నాయ పంటల సాగులో పెట్టుబడి పెట్టిన తర్వాత కోతుల వల్ల దిగుబడి తగ్గితే ఆర్థికంగా భారీగా నష్టపోతామనే భయం అన్నదాతలను పట్టి పీడిస్తోంది. మరీ ముఖ్యంగా కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును ప్రోత్సహించే ముందు ఆయా ప్రాంతాల్లో కోతుల బెడదను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది. పంటల ఎంపికపై సూచనలు ఇవ్వడంతోపాటు, పంటలను రక్షించుకునేందుకు అనువైన మార్గాలు, స్థానిక పరిస్థితులకు తగిన పరిష్కారాలపై వ్యవసాయ, అటవీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని రైతులు కోరుతున్నారు.నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని పంటల మార్పిడిని ప్రోత్సహించడం ఒకవైపు అవసరం అవుతుండగా.. మరోవైపు వన్యప్రాణుల సంచారం వల్ల పంటలకు కలిగే నష్టాన్ని తగ్గించడం కూడా కీలకంగా మారింది. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంతోపాటు, కోతుల బెడద ఎక్కువగా ఉన్న గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటేనే యాసంగి సాగుపై నెలకొన్న అనిశ్చితిని కొంతవరకు తగ్గించే అవకాశం ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు.

రేవంత్ రెడ్డి వాటర్ డిప్లామసీ ఉత్తర తెలంగాణ దాహార్తి తీర్చే బిగ్ స్కెచ్

అదిలాబాద్, :పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో అటకెక్కిన ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టులోని కీలకమైన తుమ్మిడిహట్టి బ్యారేజీని తిరిగి పట్టాలెక్కించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ఆయన సరిహద్దు దౌత్యానికి శ్రీకారం చుట్టారు. బ్యారేజీ నిర్మాణంలో ప్రధాన అడ్డంకిగా మారిన 152 మీటర్ల ఎత్తు ప్రతిపాదనకు మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆమోదం సాధించడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ముంబై వేదికగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సమావేశం నిర్వహించారు. . ఏళ్ల తరబడి కొలిక్కిరాని అంతర్రాష్ట్ర జలవివాదాన్ని పరిష్కరించేందుకు..ఓ కమిటీని ఏర్పాటు చేయాలని రెండు రాష్ట్రాలు నిర్ణయించాయి. దీంతో ఓ అడుగు ముందుకు పడినట్లే అనుకోవచ్చు. గతంలో ఎస్సారెస్పీ కమాండ్ ఏరియాతో పాటు ఉత్తర తెలంగాణ ఎగువ ప్రాంతాలకు ప్రాణహిత జలాలను మళ్లించేందుకు ఉమ్మడి ఏపీలో 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మించాలని సంకల్పించారు. అయితే, 152 మీటర్ల నీటిమట్టం వద్ద తమ రాష్ట్ర భూభాగంలో, ముఖ్యంగా గడ్చిరోలి జిల్లాలోని గిరిజన ప్రాంతాలు , అటవీ భూములు భారీగా ముంపునకు గురవుతాయని మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిని సాకుగా చూపిస్తూ నాటి కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరం వద్దకు తరలించి, రీ-డిజైన్ పేరిట వేల కోట్ల రూపాయల వ్యయాన్ని పెంచేసింది.

తుమ్మిడిహట్టి ఎత్తును 148 మీటర్లకు కుదించడం వల్ల ప్రాణహిత నది నుంచి రావాల్సిన సహజసిద్ధమైన గ్రావిటీ నీటి లభ్యత తగ్గడమే కాకుండా, పంపింగ్ భారం తీవ్రంగా పెరిగిందనే విమర్శలు వచ్చాయి.ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ చారిత్రక పొరపాటును దిద్దుబాటు చేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. మహారాష్ట్రలో ఎదురయ్యే ముంపు భయాలను శాస్త్రీయంగా నివృత్తి చేసేందుకు తెలంగాణ నీటిపారుదల ఇంజనీరింగ్ విభాగం అత్యాధునిక డిజిటల్ ముంపు మ్యాపింగ్‌ను రూపొందించింది. 152 మీటర్ల ఎత్తు వద్ద నీటిని నిల్వ చేసినప్పటికీ, మహారాష్ట్ర భూభాగంలో ముంపు ప్రభావాన్ని కనీస స్థాయికి పరిమితం చేసేలా ప్రధాన నదీ పరివాహక సరిహద్దుల్లో అత్యాధునిక రక్షణ గోడలు నిర్మిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. దీంతో పాటు, ఈ సవరించిన డిజైన్ ద్వారా ముంపునకు గురయ్యే అతికొద్ది ప్రాంతాల భూములకు సాధారణ నష్టపరిహారం కాకుండా, మహారాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్కెట్ ధర కంటే మెరుగైన కాంపెన్సేషన్ ప్యాకేజీని నేరుగా చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించడానికి అంగీకరించింది. ఈ మేరకు దేవేంద్ర ఫడ్నవీస్ ముందు ఒక స్పష్టమైన, పారదర్శకమైన 'ఫిస్కల్ ఇంజనీరింగ్ మోడల్'ను ఉంచడం ద్వారా పొరుగు రాష్ట్రాన్ని ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. విమర్శలు, వివాదాల కంటే చర్చలు, ఇచ్చిపుచ్చుకునే ధోరణి ద్వారానే అంతర్రాష్ట్ర వివాదాలు పరిష్కారమవుతాయన్నది రేవంత్ దౌత్య వ్యూహం.తుమ్మిడిహట్టి బ్యారేజీని సాధించడం అనేది రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఒక మైలురాయిగా మారనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారే

అరటిపండు ఆరోగ్య ప్రయోజనాలు..



అరటి పండు రుచికరమైన పండే కాకుండా శరీరానికి అవసరమైన కార్బోహైడ్రేట్లు, పొటాషియం, ఫైబర్, ప్రోటీన్లు వంటి కీలక పోషకాలతో నిండిన సూపర్ ఫుడ్. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం, గుండె ఆరోగ్యాన్ని కాపాడడం, రక్తపోటును నియంత్రించడం, శరీరానికి తక్షణ శక్తిని అందించడం వంటి అనేక ప్రయోజనాలను కలిగిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు దేశంలో ప్రజలు ఇష్టంగా తినే పండ్లలో అరటి పండుకు ప్రత్యేక స్థానం ఉంది. దీనిలో అనేక రకాలు ఉన్నప్పటికీ, పసుపు రంగు అరటిపండ్లు విరివిగా లభిస్తాయి. అరటి పండ్లలో పోషకాలు అపారంగా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లు, గుండెను పదిలంగా ఉంచే పొటాషియం ఇందులో అధికంగా లభిస్తాయి. అరటి పండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. ఉదాహరణకు, సుమారు 80 గ్రాముల బరువున్న ఒక అరటి పండులో 65 కిలో కేలరీల ఎనర్జీ, 1 గ్రాము ప్రోటీన్, 0.1 శాతం ఫ్యాట్, 16.2 గ్రాముల కార్బోహైడ్రేట్స్, 1.1 గ్రాముల ఫైబర్, 264 మిల్లీగ్రాముల పొటాషియం ఉంటాయి. ఈ పోషకాలు శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. మెరుగైన జీర్ణక్రియ: అరటి పండ్లలో అధికంగా ఉండే పెక్టిన్ పేగు పనితీరును మెరుగుపరుస్తుంది. దీనిలోని ఫైబర్ ఆహారం త్వరగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది, శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అధిక ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగించి, కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. అరటి పండులోని కార్బోహైడ్రేట్లు సులభంగా జీర్ణం కాని ఆహార పదార్థాలు కూడా జీర్ణం కావడానికి తోడ్పడతాయి. ఇది పేగులో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధికి సహాయపడి, ఫ్యాటీ ఆమ్లాలను ఉత్పత్తి చేస్తుంది. గుండె ఆరోగ్యం ? రక్తపోటు నియంత్రణ: అరటి పండ్లలో పొటాషియం వంటి సూక్ష్మ పోషకాలు పుష్కలం. పొటాషియం శరీరంలోని అత్యంత ముఖ్యమైన ఎలెక్ట్రోలైట్లలో ఒకటి. ఇది గుండె పనితీరును మెరుగుపరుస్తుంది, శరీరంలో ఫ్లూయిడ్ల సమతౌల్యాన్ని కాపాడుతుంది, రక్తపోటును నియంత్రిస్తుంది. పొటాషియం రక్తపోటును తగ్గించడమే కాకుండా గుండెపోటు, స్ట్రోక్ రాకుండా అడ్డుకుంటుందని శాస్త్రీయంగా నిరూపితమైంది. ఆమ్లత నియంత్రణ: పొట్టలో విడుదలయ్యే ఆమ్లాలను అరటిపండ్లు సమతౌల్యం చేస్తాయి. ఇందులో ఉండే లూకోసియానిడిన్ పేగులోని పలుచని పొరను మందంగా చేయడానికి ఉపయోగపడుతుంది, తద్వారా ఆమ్లాల ప్రభావాన్ని తగ్గిస్తుంది. బాగా పండిన అరటి పండ్లు గుండెల్లో మంట (ఎసిడిటీ) నుంచి తక్షణ ఉపశమనం కలిగిస్తాయి.

నరనరాల్లో బలహీనతను నిముషాల్లోనే తరిమికొడుతుంది



ఇవి నరాల ఆరోగ్యానికి ఎంతగానో సహాయపడుతుంది. ఇంకా దీనిలో ఉండే మెగ్నీషియం కండరాలను బలంగా చేస్తాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. మీకు ఎప్పుడైనా అలసటగా అనిపించినప్పుడు దీనిని మీరు స్నాక్‌గా ఎంచక్కా తినొచ్చు.
ఫూల్ ముఖాన నరాల ఆరోగ్యానికి ఎంతగానో సహాయపడుతుంది. ఇంకా దీనిలో ఉండే మెగ్నీషియం కండరాలను బలంగా చేస్తాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. మీకు ఎప్పుడైనా అలసటగా అనిపించినప్పుడు దీనిని మీరు స్నాక్‌గా ఎంచక్కా తినొచ్చు. ఇంకా ఇవి ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇంకా దీనిలో ఉండే ఖనిజాలు కూడా ఎముకల బలాన్నీ పెంచుతాయి.
అలాగే, ఇవి జీర్ణక్రియ పనితీరును కూడా మెరుగు పరుస్తాయి. అయితే, మీరు వీటిని సరైన మోతాదులో తీసుకుంటే మంచిది. అలా అని మరి ఎక్కువగా కూడా దీనిని తీసుకోకూడదు. బరువు తగ్గించడంలో కూడా ఇవి ఉపయోగపడతాయి. ఇంకా మీరు జంక్‌ఫుడ్‌కు బదులుగా వీటిని తక్కువ ఆయిల్ తో కాల్చుకుని మఖానా తీసుకోవచ్చు. గుండె ఆరోగ్యానికి కూడా ఇది మంచి ఆహారం. ఇంకా ఎక్కువ ఆయిల్, ఉప్పు లేకుండా దీనిని తీసుకోవడం మంచిది. హై బీపీ సమస్యలు ఉన్నవాళ్లు ఉప్పు ఎక్కువగా వెయ్యకూడదు.

వంటింటి మసాలా కాదు ఆరోగ్యానికి సహజ ఔషధం!



వంటింట్లో ప్రతిరోజూ ఉపయోగించే అల్లం కేవలం రుచికోసమే కాదు, ఆరోగ్యానికి కూడా అమూల్యమైన సహజ ఔషధం. ఇందులోని జింజరోల్ వంటి శక్తివంతమైన సమ్మేళనాలు జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, జలుబు
దగ్గును తగ్గించడం, కీళ్ల నొప్పులకు ఉపశమనం కలిగించడం, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి.
అలాగే వికారం తగ్గించడంలో, రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణకు తోడ్పడడంలో కూడా అల్లం ఉపయోగకరంగా ఉండవచ్చు. అల్లం ప్రతి వంటగదిలో దాదాపు ప్రతిరోజూ ఉపయోగించే అత్యంత ముఖ్యమైన మసాలా దినుసులలో ఒకటి. ఇది ఆహారానికి ప్రత్యేకమైన రుచి, సువాసనను అందించడమే కాకుండా శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఆయుర్వేదంలో వేల సంవత్సరాలుగా అల్లాన్ని సహజ ఔషధంగా ఉపయోగిస్తున్నారు. ఇందులో ఉండే జింజరోల్ అనే శక్తివంతమైన సమ్మేళనం యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి
ఉండటంతో శరీరాన్ని అనేక వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. అల్లంలోని జింజరోల్, షోగావోల్ వంటి సమ్మేళనాలు జీర్ణరసాల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. దీంతో ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, కడుపు బరువుగా అనిపించడం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

ఉదయాన్నే టీ, కాఫీ బదులు ఇది తాగండి..



ఉదయాన్నే టీ, కాఫీ తాగే అలవాటు జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాటికి బదులుగా సబ్జా గింజల పానీయం తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటంతో పాటు బరువు తగ్గడం, గట్ ఆరోగ్యం మెరుగుపడటం, శరీర వేడి తగ్గడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం లేవగానే చాలామంది టీ లేదా కాఫీ తాగడానికి అలవాటు పడి ఉంటారు. కొందరు దినచర్యలో భాగంగా దీన్ని అనుసరిస్తే, మరికొందరు మలబద్ధకం నుంచి ఉపశమనం కోసం తాగుతారు. అయితే, ఖాళీ కడుపుతో టీ లేదా కాఫీ తాగడం వల్ల గట్ ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇది జీర్ణక్రియ సంబంధిత సమస్యలకు దారితీస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.. ఈ సమస్యలకు పరిష్కారంగా, సబ్జా గింజల పానీయం ఒక ఆరోగ్యకరమైన, ప్రయోజనకరమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని పేర్కొంటున్నారు. సబ్జా గింజలు వాటి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందాయి. ఇవి ముఖ్యంగా జీర్ణక్రియను మెరుగుపరచడంలో, బరువు తగ్గించడంలో, శరీర వేడిని తగ్గించడంలో సహాయపడతాయి. గట్ ఆరోగ్యం మెరుగుపడటం వల్ల బీపీ, డయాబెటిస్, పీసీఓడీ, పీసీఓఎస్, క్రమరహిత పీరియడ్స్ వంటి అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. 30 సంవత్సరాలు దాటిన తర్వాత జీర్ణశక్తి క్రమంగా తగ్గుతుంది.. కాబట్టి, గట్ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. సబ్జా గింజలను తీసుకోవడం చాలా సులభం.

మిస్టరీ థ్రిల్లర్ లాంటి గేమ్ షో..



ప్రముఖ స్ట్రీమింగ్ సర్వీస్ ప్రైమ్ వీడియో 'ది ట్రెయిటర్స్ తెలుగు' తో అలరించనుంది. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ రియాలిటీ ఫార్మాట్‌ను తెలుగు ప్రేక్షకుల కోసం ప్రత్యేకమైన స్థానిక హంగులతో తీసుకొస్తున్నారు. హీరో తేజ సజ్జ ఈ షోని హోస్ట్ చేస్తున్నారు. ఈ నెల 15నుంచి ప్రతి గురువారం మధ్యాహ్నం 12 గంటలకు కొత్త ఎపిసోడ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో తేజ సజ్జా మీడియాతో ముచ్చటించారు. ట్రెయిటర్స్ గ్లోబల్‌గా చాలా పెద్ద హిట్ ఫ్రాంచైజ్. 20కి పైగా దేశాల్లో, 25కి పైగా భాషల్లో చేశారు. హిందీలో కరణ్ జోహార్ చేసి నప్పుడు నాకు దాని గురించి పెద్దగా ఆలోచన లేదు. ఒక ఎపిసోడ్ చూడడం మొదలుపెట్టి రెండు రోజుల్లో మొత్తం సీజన్ పూర్తి చేశాను. నాకు అప్పుడే కాన్సెప్ట్, షో నచ్చింది. 'మిరాయ్' సినిమా తర్వాత అమెజాన్ వాళ్లు నన్ను సంప్రదించారు. నా కెరీర్‌లో చాలా త్వరగా ఓకే చేసిన ప్రాజెక్ట్ ఇదే.
ఈ షో ఫార్మాట్ అంత స్ట్రాంగ్‌గా ఉంది కాబట్టే, అన్ని భాషల్లో విజయవంత మైంది. తెలుగులో ఇంత పెద్ద స్కేల్‌లో ఒక రియాలిటీ షో ఎప్పుడూ చూడలేదు. ఈ షో ఫార్మాట్ చాలాడిఫరెంట్‌గా ఉంటుంది. నిజంగా ఇది ఒక మర్డర్ మిస్టరీ సినిమా లా థ్రిల్లర్ సినిమా చూస్తున్నట్టుగా ఉంటుంది. ఈ షోను హోస్ట్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. 11 రోజులు షూట్ చేశాం. మొత్తం పది ఎపిసోడ్లు.
హోస్ట్ క్యారెక్టర్ కూడా ఇందులో చాలా కీలకం. ఇటీవలే 'జాంబీ రెడ్డి 2' షూటింగ్ స్టార్ట్ చేశాం. చాలా క్రేజీ ఎంటర్ టైనర్ చేయాలనేది మా ప్రయత్నం. ఇది కచ్చితంగా అలరిస్తుంది.

హోదాల కంటే గౌరవమే విలువైనది



సోషల్ మీడియాలో తన పేరును వాడుతూ వస్తున్న తప్పుడు ప్రచారాలు, గాలి వార్తలపై టాలీవుడ్ ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ మరోసారి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వరకే ఓ పోస్ట్ ద్వారా ఈ విషయాన్ని తెలిపిన ఆయన.. తాజాగా, కీలక ప్రకటన విడుదల చేశారు. తనకు ఎలాంటి పదవులు, హోదాలు,అధికారాల మీద ఎలాంటి వ్యామోహం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఇన్నేళ్లుగా అందించిన ప్రేమ, అభిమానంతో సంపాదించుకున్న గౌరవమే తనకు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. తన గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని, తన ఆలోచనలు, ప్రయాణం ఏంటో తనను దగ్గరగా చూసిన ప్రతి ఒక్కరికీ తెలుసని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని కీలక విజ్ఞప్తులు చేశారు. దయచేసి లేనిపోని విషయాలను తన పేరుతో ముడిపెట్టవద్దని, తన ప్రమేయం లేని విషయాల్లో తన పేరును ఎక్కడా ఉపయోగించవద్దని కోరారు. తాను ఎప్పుడూ చెప్పని విషయాలను తన మాటలుగా, తాను చేయని పనులను తన పనిగా ప్రచారం చేయవద్దని అన్నారు.

మాస్, కమర్షియల్ చిత్రాల్లో మాత్రమే నటిస్తా!



కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ తన కెరీర్ పరంగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఓ సమావేశంలో పాల్గొన్న ఆయన ఇకపై తానుపూర్తి స్థాయి వినోదాన్ని అందించే మాస్ కమర్షియల్ చిత్రాల్లో మాత్రమే నటిస్తానని స్పష్టం చేశారు. అభిమానుల అంచనాలకు తగ్గట్టుగానే తన నెక్ట్స్‌ప్రాజెక్ట్స్ ఉండబోతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా తన రెండు మోస్ట్ అవైటెడ్ సినిమాల గురించి క్రేజీ అప్‌డేట్స్ పంచుకున్నారు. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న రూరల్ యాక్షన్ మూవీ 'సెయోన్' షూటింగ్ ఇప్పటికే 60 శాతం పూర్తయిందని తెలిపారు. ఇందులో సాంగ్స్, కీలక సన్నివేశాల షూటింగ్ కంప్లీట్ అయిందని, త్వరలో కొన్ని హై-వోల్టేజ్ యాక్షన్ సీన్స్ తీయాల్సి ఉందని చెప్పిన ఆయన.. ఈ చిత్రాన్ని పొంగల్ కానుకగా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే 'పార్కింగ్' చిత్రంతో నేషనల్ అవార్డ్ అందుకున్న రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'sai 27' ఫస్ట్ షెడ్యూల్ ఇప్పటికే మొదలైందని చెప్పారు. ఓ అదిరిపోయే ఓపెనింగ్ ఫైట్ సీక్వెన్స్‌తో పాటు సాంగ్ షూటింగ్ కూడా కంప్లీట్ చేసినట్లు శివకార్తికేయన్ తెలిపారు. పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ నిర్మిస్తున్నారు. ఇక ఇందులో కాయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

రిలేషన్‌షిప్‌పై హింట్ ఇచ్చిన తరుణ్ భాస్కర్..!



టాలీవుడ్‌లో మోస్ట్ టాలెంటెడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ తరుణ్ భాస్కర్, గ్లామరస్ బ్యూటీ ఈషా రెబ్బా రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. 'ఓం శాంతి శాంతి శాంతి' సినిమాలో తొలిసారిగా వీరు కలిసి నటించారు. అయితే అప్పటి నుంచి వీరిద్దరూ ఎక్కడికి వెళ్లినా కలిసి కనిపించడం, పలు ఈవెంట్లు, వెకేషన్స్‌కు కలిసి వెళ్తూ మీడియాకు చిక్కుతుండటంతో వీరి డేటింగ్ రూమర్స్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. ఈ వార్తలపై గతంలో స్పందించిన తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా తాము కేవలం మంచి స్నేహితులమని క్లారిటీ ఇచ్చినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం వీరికి సంబంధించిన పుకార్లు ఎప్పుడూ ఆగడం లేదు. ఈ ఇద్దరూ కలిసి వినాయక చవితి వేడుకలను అత్యంత ఆనందంగా జరుపుకున్నారు. పండగ రోజున కలిసి పూజ చేస్తున్న ఒక ప్రత్యేకమైన ఫొటోను తరుణ్ భాస్కర్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. ఈ ఫొటో ఒక్కసారిగా
టాలీవుడ్ చర్చకు దారితీసింది. ఈ పోస్ట్‌పై ప్రముఖ నటి మంచు లక్ష్మితో పాటు పలువురు సెలబ్రిటీలు, నెటిజన్లు స్పందిస్తూ తమ సంతోషాన్ని, తెలియజేస్తున్నారు. తరుణ్ భాస్కర్ షేర్ చేసిన ఈ ఫొటో చూసిన నెటిజన్లు రకరకాలుగా కామెంట్లు పెడుతున్నారు.

కెమెరా ముందు నటించడం అంటే చాలా ఇష్టం..



'కేజీఎఫ్' మూవీతో ఓవర్ నైట్ స్టార్‌డెమ్ తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి, ప్రస్తుతం వెంకటేష్ హీరోగా వస్తున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంలో నటిస్తోంది. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ త్వరలోనే థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీనిధి.. తాను తక్కువ సినిమాలు చేయడానికి అసలు కారణం ఏంటో క్లారిటీ ఇచ్చింది. గత కొన్నేళ్లుగా తాను చాలా తక్కువ ప్రాజెక్ట్స్ చేస్తుండటంతో అందరూ సెలక్టివ్‌గా ఉంటుందని అనుకుంటున్నారని, కానీ నిజానికి తనకు కెమెరా ముందు నటించడం అంటే చాలా ఇష్టమని శ్రీనిధి తెలిపింది. మంచి ఆఫర్లు వస్తే ఏడాదికి నాలుగు, ఐదు సినిమాలు చేయడానికి కూడా తాను సిద్ధమేనని స్పష్టం చేసింది. అయితే తనకు తగినట్లుగా మంచి స్క్రిప్ట్, ఇంట్రెస్టింగ్ టీమ్ కుదిరితేనే ఆ ప్రాజెక్ట్‌లను ఓకే చేస్తానని చెప్పింది.
కొన్నిసార్లు తన టైమింగ్ బాగోకపోవడం వల్ల కావచ్చు, లేదా మేకర్స్ తనను సరిగ్గా అంచనా వేయలేకపోవడం వల్ల కావచ్చు..అనుకున్నన్ని అవకాశాలు రాలేదని అభిప్రాయపడింది. తాను మంచి యాక్టర్ కాదేమో అని అందుకే అవకాశాలు ఇవ్వడం లేదనే భావన కలుగుతుందని చెప్పింది.
తన గురించి తాను ఎప్పుడూ గొప్పగా ఊహించుకోనని, ఎప్పుడూ వాస్తవానికి దగ్గరగానే ఉంటానని తెలిపింది. కొత్త డైరెక్టర్ అయినా, పెద్ద డైరెక్టర్ అయినా తనకు అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చెబుతానని, కేవలం సినిమాపై ఉన్న ప్యాషన్‌తోనే తన పని తాను చేసుకుంటూ వెళ్తానని శ్రీనిధి చెప్పుకొచ్చింది. ఇక వెంకటేష్ – త్రివిక్రమ్ కలయికలో వస్తున్న 'ఆదర్శ కుటుంబం' సినిమా గురించి మాట్లాడుతూ.. ఈ గోల్డెన్ కాంబో మూవీలో తనకు ఛాన్స్ వస్తుందని కలలో కూడా అనుకోలేదంటూ సంతోషం వ్యక్తం చేసింది.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com